నేటి కందం- నేటికి అందం

చాచిన శుభ హస్తమ్మయి
దోచిన ప్రియ మానసమయి తుష్టత నిడగన్
ధీచతురత గల విబుధులు
యోచనతో జరుపవలె వయోలిన్ దినమున్

(డిసెంబరు 13 ప్రపంచ వయోలిన్ దినం)

-రాధశ్రీ

నేటి నిజం

తెలుగు దినపత్రిక

చురక

రాజ్యసభ చైర్మన్
రాజకీయ స్వపక్షం
అయిపోతే అవిశ్వాస
ఆయుధంగా విపక్షం
కాకున్నా సర్కారుకు
కనువిప్పు జ్ఞానం
చివరకది ఓడినా
చరితాత్మక స్థానం

-వేల్పుల నారాయణ

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 13-12-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:102 పేజీలు:6 వెల: రూ.1/-

లగచర్ల నిందితుడికి గుండెపోటు.. బేడీలతో హాస్పటల్‌కు

నేడు రెండో రోజు విచారణ 12:లగచర్ల దాడి కేసులో నిందితుడిగా ఉన్న ఖైదీ ఈర్యా జైల్లో లగ చర్ల కేసులో నిందితుడిగా ఉన్న ఖైదీ ఈర్యా నేడు గుండెపోటుకు గురయ్యారు. అయన తనకు చాతీ నొప్పిగా ఉందని జైలు సిబ్బందికి చెప్పడంతో హుటాహుటిన సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అక్కడ వైద్య పరీక్షలు చేస్తుండగా గుండెపోటుకు గురయ్యారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఈసీజీ, 2 డీఏకో పరీక్షలు చేయించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు.

కాగా గత నెల 11న వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్ పై దాడి కేసులో రిమాండ్ లో ఉన్న ఖైదీ ఈర్యా గతంలోనే తనకి గుండె సమస్య ఉన్నట్టు వెల్లడించారు

. మూడు నెలల కిందే ఇంటి వద్ద ఆస్పత్రికి వెళ్లగా స్టంట్ వెయ్యాలని వైద్యులు చెప్పినట్లు ఖైదీ వెల్లడించారు. కానీ తన ఆర్థిక పరిస్థితుల వల్ల సర్జరీ చేయించుకోలేదని తెలిపారు.

రిమాండ్ ఖైదీ ఈర్యాకు సంగారెడ్డి జిల్లా ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇది ఇలా ఉంటే బేడీలతో వైద్య పరీక్షలు ఈర్యాను తీసుకురావడం పట్ల బిఆర్ఎస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రైతులకు మీరు ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ ప్రశ్నించింది.

రాష్ట్రవ్యాప్తంగా నాలుగు రోజుల పాటు ధరణి పోర్టల్ సేవలు బంద్

హైదరాబాద్ డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రాష్ట్రవ్యాప్తంగా నాలుగు రోజుల పాటు ధరణి పోర్టల్ సేవలు బంద్ కానున్నాయి. డేటాబేస్ వర్షన్ అప్‌గ్రేడ్ చేయనున్న నేపథ్యంలో ధరణి సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. గురువారం సాయంత్రం 5 గంటల నుంచి అప్‌గ్రేడేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ నెల 16వ తేదీ సోమవారం ఉదయానికి ఈ అప్‌గ్రేడేషన్ ప్రక్రియ ముగియనుంది. కాబట్టి ఈ మధ్యకాలంలో ధరణి సేవలు అందుబాటులో ఉండవని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. నిజానికి గత మూడు రోజుల నుంచే ధరణి సేవల్లో తీవ్ర అంతరాయం ఏర్పడింది. బుధవారం నుంచి ధరణి ఓటీపీలు కూడా రావడం లేదని మీ సేవా నిర్వాహకులు ఫిర్యాదు చేశారు. అంతకంటే ముందు రెండు రోజులు ధరణి పోర్టల్ ద్వారా కేవలం సేల్ డీడ్ మాత్రమే అయ్యాయని చెబుతున్నారు. టీఎం 33, గిఫ్ట్ డీడ్స్ వంటి మాడ్యుల్స్ పనిచేయలేదని అంటున్నారు.

కాల్పుల మోతతో మరోసారి దద్దరిల్లిన ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం

-ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతి

ఛత్తీస్‌గఢ్ డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లింది. నారాయణ్‌పూర్ జిల్లా లోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతం లో భద్రతా సిబ్బంది,మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు. యాంటీ నక్సల్ ఆపరేషన్‌లో భాగంగా ఛత్తీస్‌గఢ్ లోని నారాయణ్‌పూర్,దంతెవాడ,జగదల్‌పూర్, కొండగావ్ జిల్లాల భద్రతా బలగాలు బస్తర్ పరిధి లోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. డీఆర్‌జీ ,ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ దళాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో దండకారణ్యంలో కూంబింగ్ చేస్తుండగా భద్రతా బలగాలపైకి మావోయిస్టులు కాల్పులకు దిగారు. దీంతో దళాలు ఎదురుకాల్పులు జరిపాయి. తెల్లవారు జామున 3 గంటల నుంచి ఈ ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో మావోయిస్టుల కోసం ముమ్మరంగా గాలింపు చేపట్టారు. మావోయిస్టులకు కంచుకోటగా ఉన్న అబూజ్‌మట్ అటవీ ప్రాంతం టార్గెట్‌గా భద్రతా బలగాలు అడుగులు వేస్తున్నాయి. సుమారు లక్షల మంది పారామిలిటరీ బలగాలు వరుస ఎన్‌కౌంటర్లకు దిగుతున్నారు. దీంతో తెలంగాణఛత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లో హై అలర్ట్ వాతావరణం నెలకొంది. భద్రాద్రి కొత్తగూడెం ఏజెన్సీతోపాటు మొత్తం గోదావరి పరివాహక ప్రాంతాల్లో హైఅలర్ట్ వాతావరణం కనిపిస్తోంది. ఇటీవల తెలంగాణలో రెండు భారీ ఎన్‌కౌంటర్లు జరిగాయి. సెప్టెంబర్ 5న కొత్తగూడెం ఎన్‌కౌంటర్, డిసెంబర్ 1న చలపాక ఎన్‌కౌంటర్ జరిగాయి.

సీఎం రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా సంతోష్ ట్రోఫీ పోస్టర్ ఆవిష్కరణ

న్యూఢిల్లీ డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఈనెల 14 నుండి హైదరాబాద్ నగరంలో ప్రారంభం కానున్న సంతోష్ ట్రోఫీ పోస్టర్ను సీఎం రేవంత్ రెడ్డి ఈరోజు న్యూఢిల్లీలోని తన నివాసంలో ఆవిష్కరించారు.

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి మల్లు రవి, బలరాం నాయక్, జీ వంశీ రామ సహాయం రఘురా మిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు జితేందర్ రెడ్డి, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. 57 సంవత్సరాల తర్వాత హైదరాబాద్ నగరం

చారిత్రాత్మకమైన ఫుట్ బాల్ క్రీడా ప్రతిష్ఠాత్మక టోర్నీ సంతోష్ ట్రోఫీకి ఆతిథ్యం ఇవ్వడం సంతోషకరమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. డిసెంబర్ 14 నుండి డిసెం బర్ 31 వరకు దాదాపు 37 వివిధ రాష్ట్రాల జట్లు పాల్గొంటున్న ఈ సంతోష్ ట్రోఫీ కి సంబంధించి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి తెలిపారు

లగ్గచర్ల రైతు ఘటనపై సిఎం ఆరా

-రైతులు బేడీలు వేయడం ఏమిటని పోలీస్ అధికారులను నిలదీత
-వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశం
-సమగ్ర నివేదిక అందజేయాలని డిజిపి సూచన

హైదరాబాద్, డిసెంబర్ 12:లగచర్ల దాడి కేసులో నిందితులైన రైతు ఈర్యా నాయక్ కు పోలీసులు బేడీలు వేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.. గుండెపోటుతో వచ్చిన రైతును బేడీలతో హాస్పటల్ తీసుకెళ్లడం ఏమిటని పోలీసు ఉన్నతాధికారులను ప్రశ్నించారు.

. ఢిల్లీ పర్యటనలో ఉన్నరేవంత్ సంఘటన గురించి తెలిసిన వెంటనే నేరుగా ఫోన్ లో డిజిపితో మాట్లాడారు.. ఇలా ఎందుకు ప్రవర్తించారంటూ ఫైర్ అయ్యారు. సంబంధిత సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.. అలాగే ఈ ఘటనపై సమగ్ర నివేదిక ఇవ్వాలని డిజిపిని కోరారు.. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న రైతుకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

ఈనెల 16 నుంచి యాదగిరిగుట్టలో ధనుర్మాస ఉత్సవాలు

యాదాద్రి,భువనగిరి , డిసెంబర్ 12: యాదాద్రి జిల్లాలోని యాదగిరి గుట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఈనెల 16 నుంచి జనవరి 14వ తేదీ వరకు ధనుర్మాస ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వివరించారు.

ప్రతిరోజు ఉదయం 3.30 గంటలకు ఆలయాన్ని తెరిచి, ఉదయం 4 గంటల వరకు సుప్రభాతం, ఉదయం 4 నుంచి 5 వరకు తిరువారాధన, బాలభోగం,ఆరగింపు, ఉదయం 5.45 వరకు తిరుప్పావై సేవాకాలం, తీర్థ ప్రసాదాల గోష్ఠిని నిర్వహిస్తామన్నారు.

కొత్త వాణిజ్య భవనాలపై సోలార్ తప్పనిసరి చేయాలి

-డైరీ & ఫుడ్ ఎక్స్‌పోస్ 4వ ఎడిషన్,ఇండియా గ్రీన్ ఎనర్జీ ఎక్స్‌పో ప్రారంబించిన మంత్రి పొన్నం

హైదరాబాద్, డిసెంబరు 12, (ఎక్స్ ప్రెస్ న్యూస్):మీడియా డే మార్కెటింగ్ (ఓఆఓ), నగరానికి చెందిన ప్రసిద్ధ ఎక్స్‌పోస్ నిర్వాహకులు డైరీ ఉ ఫుడ్ ఎక్స్‌పోస్ 4వ ఎడిషన్ మరియు ఇండియా గ్రీన్ ఎనర్జీ ఎక్స్‌పో యొక్క 6వ ఎడిషన్ ఉ గ్రీన్ 4వ ఎడిషన్‌ను డైరీ, ఫుడ్ ఎక్స్‌పోస్‌ను పరిశ్రమల, సంఘాల నాయకులతో కలిసి తెలంగాణ ప్రభుత్వ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, గురువారం ప్రారంభించారు. అనంతరం ఎక్స్‌పోను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రారంభోత్సవం అనంతరం తెలంగాణ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ అధ్యక్షుడు బి అశోక్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సోలార్ పవర్ పాలసీ 2015 సంవత్సరం లో ఎంతో సంచలనం సృష్టించి భారతదేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా నిలిచిందన్నారు. కానీ మనము ఆ స్థానాన్ని ఎక్కువ కాలం కొనసాగించలేకపోయాము మరియు ఇప్పుడు మనము భారతదేశంలోని మొదటి పది రాష్ట్రాల్లో కూడా లేము. మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు వంటి అనేక రాష్ట్రాలు మనకంటే ముందుకు వెళ్లాయి. 2017 తర్వాత పెట్టుబడిదారులు రాష్ట్రం నుంచి వెనక్కి తగ్గారు. ఇప్పుడు సోలార్ పరిశ్రమ మన రాష్ట్రం లో చాల వెనుకబడిఉంది. తెలంగాణ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పరకాల రాజేష్ ఆయనతో కలిసి మాట్లాడారు. ప్రధానమంత్రి సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన, ప్రధాన్ మంత్రి కిసాన్ ఊర్జా సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్ (ఖఓ-ఐబూజఓ) వంటి పథకాల కింద సౌరశక్తిని ప్రోత్సహించేందుకు భారత కేంద్ర ప్రభుత్వం అనేక రాయితీలను అందజేస్తుందని రాజేష్ తెలిపారు. కానీ తెలంగాణ రాష్ట్రం పరిశ్రమను ప్రోత్సహించదు లేదా పరిశ్రమను ప్రోత్సహించడానికి అటువంటి రాయితీలు లేదా ప్రోత్సాహకాలను అందించడం లేదు అన్నారు. ప్రభుత్వ భవనాలన్నింటిలో తప్పనిసరిగా సోలార్ ప్యానెల్స్ ఉండాలనేది తార్కికమని ఇరువురు నేతలు సూచించారు. అలా చేయడం ద్వారా వారు ఇతరులకు ఆదర్శంగా ఉండాలన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ (ఖఓఉ) పథకం కూడా అదే నిర్దేశిస్తుంది. ఖఓఉ కింద కూడా భారతదేశంలోని ప్రభుత్వ కార్యాలయాలు 2025 నాటికి 100 శాతం సోలరైజేషన్ ఉండేలా ఆదేశాన్ని పొందాయి. తెలంగాణలో 30,000 పాఠశాలలు ఉన్నాయని అవన్నిటి పైన సోలార్

పలకలను ఏర్పాటు చేసేవిధంగా విధివిధానాలు రూపొందించాలని అన్నారు. ఇతర ప్రముఖులలో శ్రీమతి దాసరి అరుణ, ప్రెసిడెంట్ దళిత్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (డిఐసిసిఐ) హైదరాబాద్ - తెలంగాణ రాష్ట్రం; శ్రీ అద్నాన్ సాజిద్ ఖాన్ (గల్లు దాదా ఫేమ్); నటుడు శ్రీ షెహబాజ్‌ఖాన్ మరియు ఆటోమోటివ్ ఉ రెన్యూవబుల్ అసోసియేషన్ ఉ ఇండస్ట్రీ సభ్యులతో పాటు ఇతర ప్రభుత్వ అధికారులు ప్రాంతంబొత్సవ కార్యక్రమం లో పాల్గొన్నారు.

రూపాయలు 11,000/- ఒక్కసారి పెట్టుబడితో

కిరాణా షాపు నుండి పాన్ షాప్ నుండి టైర్ పంక్చర్ వరకు ఎలక్ట్రిక్ వాహన ఛార్జింగ్ స్టేషన్ ను ఏర్పాటు చేయగలరు . 11,000/- తో టూ మరియు త్రీ వీలర్ ఛార్జింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేయడానికి విప్లవాత్మక నమూనాతో వచ్చామని వర్మాస్‌కు చెందిన రామ్ వేమిరెడ్డి తెలిపారు. . ఇవి 13వ తేదీ వరకు తెరిచి ఉంటాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తెరిచి ఉంటాయి.

మా పాలన పట్ల ప్రజలు సంతృప్తిగానే ఉన్నారు..

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:తెలంగాణలో ప్రజాపాలన పట్ల 50 శాతానికి పైగా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ఎక్కడ వందశాతం మంది ప్రభుత్వ పాలన పట్ల సంతోషంగా ఉంటారనుకోవడం లేదని చెప్పారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన నేటి ఉదయం తెలం గాణ కాంగ్రెస్ ఎంపీలకు అల్పాహార విందు ఇచ్చారు.

ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూప్రజాస్వామ్యం అంటే ఎంతో కొంత వ్యతిరేకత ఉంటుందని చెప్పారు.

కాగా, మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో ఈరోజు రాహుల్ గాంధీని కలవలేదని అన్నారు.

హైడ్రాకు అందరూ సమానమే .

హైడ్రాకు ధనిక, పేద అన్న తేడా లేదని స్పష్టం చేశారు భట్టి. ఎవరు చెరువులను ఆక్రమించిన వారిపై హైడ్రా చర్యలు తీసుకుంటుందని తెల్పిచెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టబోతున్నామని తెలిపారు. రైతు భరోసాను సంక్రాంతి నుంచి అమలుచేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించామని అన్నారు.

రైతులకు ఇచ్చే బోనస్‌లో రైతు భరోసా, రుణమాఫీ కన్నా ఎక్కువ లబ్ధి రైతులకు చేకూర్చుతుందని వివరించారు.

తెలంగాణ తల్లి గతంలో అధికారికంగా లేదని గుర్తుచేశారు. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరగాలన్న నిబంధన లేదని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అసెంబ్లీ రూల్స్ మార్చారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో చేసిన అప్పులకు 11 నెలల్లో రూ.64 వేల కోట్ల అసలు వడ్డీ కట్టామని తెలిపారు. రాష్ట్రం ఏర్పడే నాటికి ఏడాదికి రూ.6400 కోట్లు ఉంటే ఇప్పుడు ఏడాదికే రూ.64 వేల కోట్లు కట్టాల్సి వచ్చిందని మల్లు తెలిపారు.

తాము కేసీఆర్ పాలన కంటే మెరుగైన పాలన తమ ప్రభుత్వంలో అందిస్తున్నామని పేర్కొన్నారు.

తమ ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టింది అందుకే ప్రచారంలో వెనుకబడ్డామని అన్నారు. పదేళ్ల తర్వాత హాస్టళ్లకు ఇచ్చే డైట్ చార్జీలు పెంచామని తెలిపారు. డిసెంబర్ 14 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్స్‌లో ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తామని ప్రకటించారు భట్టి.

పెద్ద స్పీడ్ బ్రేకర్ పైనుంచి వెళ్లిన స్కూటర్..

డెహ్రాడూన్, డిసెంబర్ 12: వాహనాల వేగం నియంత్రణ కోసం రోడ్డుపై ఏర్పాటు చేసిన పెద్ద స్పీడ్ బ్రేకర్ ప్రమాదాలకు నిలయంగా మారింది. ఆ స్పీడ్ బ్రేకర్‌పై నుంచి వెళ్లిన వాహనాలు గాల్లో ఎగురుతున్నాయి. స్పీడ్‌గా వెళ్లిన ఒక స్కూటర్ ఎగిరిపడింది. దీంతో దానిని నడిపిన వ్యక్తి గాయపడ్డాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌లో ఈ సంఘటన జరిగింది. క్లాక్ టవర్ సమీపంలోని రోడ్డుపై భారీ సైజులో స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేశారు. వాహన చోదకులను అప్రమత్తం చేసే సూచనలు కూడా లేవు. దీంతో వేగంగా వెళ్లే వాహనాలు గాల్లో ఎగురుతున్నాయి.

కాగా, కొంచెం స్పీడ్‌తో వెళ్లిన ఒక స్కూటర్ ఊహించని విధంగా గాలిలోకి ఎగిరి పడింది. దీంతో స్కూటర్ నడిపిన వ్యక్తి గాయపడ్డాడు. గమనించిన స్థానికులు అతడికి సహాయం చేశారు. అయితే ఈ స్పీడ్ బ్రేకర్ కారణంగా ఏడు ప్రమాదాలు నమోదయ్యాయి. మూడేళ్ల చిన్నారితో సహా ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు.

మరోవైపు వాహనాల వేగం నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన ఈ స్పీడ్ బ్రేకర్ డిజైన్ లోపం కారణంగా పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ స్పీడ్ బ్రేకర్ పైనుంచి వెళ్లే వాహనాలు గాలిలోకి ఎగురుతున్నాయి. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు వెల్లువెత్తాయి.

అన్నదాతలపై ఇదేనా మీ గౌరవం.. లగచర్ల రైతుకు సంకెళ్లు వేయడంపై నిరంజన్ రెడ్డి ధ్వజం

హైదరాబాద్, డిసెంబర్ 12: లగచర్ల రైతు హీర్యా నాయక్‌ను చికిత్స కోసం సంగారెడ్డి ఆస్పత్రికి బేడీలతో తీసుకెళ్లడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతన్నకు బేడీలా అని ప్రశ్నించారు. ఇదేనా ప్రజా పాలన? ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అని నిలదీశారు.

రైతు తనకు గుండె నొప్పి వచ్చిందన్నా ఈ పాలకుల గుండె కరగదా అని నిలదీశారు. ప్రజా పాలనలో లగచర్ల రైతుకు జరిగిన సన్మానమిదా అని ప్రశ్నించారు. ఫార్మాక్లస్టర్ పేరిట గిరిజన తండాల్లో మంటలు రాజేసి ఎదురుతిరిగిన రైతుల మీద అక్రమ కేసులు బనాయిస్తారా? అని మండిపడ్డారు. అర్ధరాత్రి ఇండ్ల మీద పడి ఆడబిడ్డలను వేధించిన సర్కార్‌కు అన్నదాత అంటే గౌరవం ఉంటుందా అని విమర్శించారు. భూమిని నమ్ముకుని బువ్వను అందించే రైతన్న మీద కాంగ్రెస్ ప్రభుత్వం ప్రేమ ఇదేనా అని మండిపడ్డారు.

లగచర్లలో అధికారులపై దాడి కేసులో అరెస్టయి రిమాండ్‌లో ఉన్న హీర్యానాయక్ ఇటీవల అస్వస్థతకు గురయ్యాడు. గురువారం గుండె సమస్యరావడంతో అతడికి సంకెళ్ళ తోనే (ఊజీనిట అబీటటబ) జైలు సిబ్బంది సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి 2డీ ఈకో పరీక్షలు నిర్వహించారు. సంకెళ్లు వేసి తీసుకురావడం భావ్యంకాదని గతంలో కోర్టులు తీర్పు చెప్పినా కూడా పోలీసులు రైతు హీర్యానాయక్‌కు సంకెళ్లు వేయడం పట్ల పలువురు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం.. ఈ సమావేశాల్లోనే సభ ముందుకు బిల్లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:జమిలి ఎన్నికలకు సంబంధించి కీలక ముందడుగు పడింది. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా రూపొందించిన 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ బిల్లుకు ఆమోదం లభించింది. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు తెలిసింది. బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందడమే తరువాయిగా ఉంది.

ఇక ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టిన తర్వాత విస్తృత సంప్రదింపుల కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి (జేపీసీ) సిఫార్సు చేసే అవకాశం ఉన్నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ బిల్లుపై చర్చించేందుకు అన్ని రాష్ట్రాల అసెంబ్లీల స్పీకర్‌లనూ ఆహ్వానించనున్నట్టు సమాచారం. కాగా, జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలపై కేంద్ర ప్రభుత్వం నియమించిన రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇప్పటికే నివేదిక సమర్పించిన సంగతి తెలిసిందే.

కూతురితో అసభ్యంగా ప్రవర్తించాడని.. కువైట్ నుంచి వచ్చి వృద్ధుడిని చంపేసిన తండ్రి!

హైదరాబాద్, డిసెంబర్ 12:కన్న కూతురికి జరిగిన అన్యాయాన్ని భరించలేకపోయిన ఓ తండ్రి దారుణ నిర్ణయం తీసుకున్నాడు. కుమార్తెపై అత్యాచారానికి యత్నించిన వృద్ధుడిని దారుణంగా హత్య చేశాడు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ బాలిక తండ్రి వీడియో రిలీజ్ చేయడం ఇప్పుడు సంచలనంగా మారింది. పోలీసులను ఆశ్రయించినప్పటికీ పట్టించుకోకపోవడంతోనే.. తానే స్వయంగా కువైట్ నుంచి వచ్చి మరీ హత్య చేయాల్సి వచ్చిందని ఆ వీడియోలో బాలిక తండ్రి పేర్కొన్నారు.

అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె మండలం మంగంపేట గ్రామంలో గత శనివారం తెల్లవారుజామున నిద్రిస్తున్న ఓ వికలాంగుడైన గుట్ట ఆంజనేయులు (59)ని దారుణంగా హత్య చేశారు. వృద్ధుడి తలపై ఓ దుండగుడు ఇనుప రాడ్డుతో బలంగా మోది హత్య చేశారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. వృద్ధుడిని చంపేంత కోపం ఎవరికి ఉందనే కోణంలో విచారణ చేపట్టారు. అయినప్పటికీ ఈ కేసులో ఎలాంటి ముందడుగు పడలేదు. ఇదే సమయంలో కువైట్ నుంచి ఆ వృద్ధుడి బంధువు ఒక వీడియో రిలీజ్ చేశాడు. అందులో ఆ వృద్ధుడిని చంపింది తానేనని వెల్లడించడం సంచలనంగా మారింది. అయితే ఆ వృద్ధుడిని ఎందుకు చంపాల్సి వచ్చిందో కారణం కూడా వివరించారు.

మంగంపేటకు చెందిన చంద్రకళ, ఆంజనేయ ప్రసాద్ దంపతులు కొంతకాలం క్రితం బతుకుదెరువు కోసం కువైట్ వెళ్లారు. గల్ఫ్ దేశం వెళ్తూ తమ ఒక్కగానొక్క కుమార్తె (12)ను చంద్రకళ చెల్లెలు లక్ష్మీ, వెంకటరమణ దంపతుల ఇంట్లో ఉంచి వెళ్లారు. వెంకటరమణ తండ్రి ఆంజనేయులు మనమరాలు వరస అయ్యే ఆ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. కానీ ఈ విషయాన్ని దాచిన శశికళ.. కువైట్‌లో ఉంటున్న తన అక్కకు ఫోన్ చేసి తమ కుమార్తెను తీసుకెళ్లాలని చెప్పింది. దీంతో చంద్రకళ ఇండియాకు వచ్చి కుమార్తెను కువైట్‌కు తీసుకెళ్లింది. ఆ తర్వాత ఏమైందని కుమార్తెను అడగ్గా.. భయపడుతూ జరిగిన విషయం మొత్తం బయటపెట్టింది.

తాను నిద్రిస్తున్న సమయంలో తాత (ఆంజనేయులు) తన దుస్తులు

మొత్తం తీసేసి, నోరు నొక్కి బలత్కారం చేయబోయాడని చెప్పింది. భయంతో కాసేపు అలాగే ఉండిపోయానని, ఆ తర్వాత గట్టిగా అరవడంతో పిన్ని వచ్చి కాపాడిందని చెప్పుకొచ్చింది. దీంతో కోపోద్రేక్తుడైన ఆంజనేయ ప్రసాద్.. తన మరదలికి ఫోన్ చేసి విషయం అడిగారు. ఆమె సరిగ్గా స్పందించకపోవడంతో ఓబులవారిపల్లె పోలీసులకు ఫిర్యాదు చేయాలని కుమార్తె, భార్యను మళ్లీ ఇండియాకు పంపించారు. అయితే పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, వారు కేవలం మందలించి వదిలేశారు. ఈ విషయాన్ని ఆంజనేయ ప్రసాద్‌కు అతని భార్య చెప్పడంతో తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. ఆడపిల్లపై అసభ్యకరంగా ప్రవర్తించినా పోలీసులు పట్టించుకోకపోవడం ఏంటని మనస్తాపం చెందాడు. దీంతో ఓ నిర్ణయానికి వచ్చాడు. అనుకున్నదే తడవుగా కువైట్ నుంచి శనివారం ఇండియా వచ్చి ఇంటి ఆవరణలో నిద్రిస్తున్న ఆంజనేయులు తలపై ఇనుప రాడ్డుతో మోది హత్య చేసి వెంటనే కువైట్ వెళ్లిపోయాడు.

కువైట్ వెళ్లిపోయిన అనంతరం ఆంజనేయ ప్రసాద్ జరిగిన విషయం మొత్తాన్ని చెబుతూ ఒక వీడియో చిత్రీకరించాడు. దాన్ని సోషల్‌మీడియాలో పోస్టు చేస్తూ.. ఆడబిడ్డ తండ్రిగా తాను చేసింది న్యాయమేనని భావిస్తున్నట్లు చెప్పారు. తనకు చట్టంపై గౌరవం ఉందని, త్వరలోనే లొంగిపోతానని చెప్పాడు.

భూగోళాన్ని చుట్టేసిన గాలి కాలుష్య మబ్బులు

ప్రపంచాన్ని కలుషిత గాలి చుట్టేసింది. విశ్వ మానవాళి ఊపిరితిత్తులు మసిబారుతున్నాయి. ప్రపంచమే ఊపిరి బిగబట్టి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతోంది. ముఖ్యంగా పట్టణాల్లో గాలి విషతుల్యం అవుతున్నది. ఏ దేశం చూసినా ఏ మున్నది గర్వ కారణం, సమస్త దేశాలు గాలి కాలుష్య నరక కూపం. నగరవాసుల జీవితం గాల్లో దీపమైంది. బయట పని చేస్తేనే రెండు పూటల ముద్ద దొరుకుతుందని, బయటకు వెళితే మరణం దరిచేరే ప్రమాదపు అంచున బతుకుతున్నామని నగరవాసులు వాపోతున్నారు. గాలి కాలుష్య కూపంలో జీవిస్తున్న నగరవాసులకు అనారోగ్యాలు, అకాల మరణాలు సర్వసాధారణం అయ్యాయి. పిఎమ్2.5 కాలుష్యానికి గురైన పట్టణవాసులకు గుండె జబ్బులు, అస్తమా, క్యాన్సర్, స్ట్రోక్, ఊపిరితిత్తుల సమస్యలతో పాటు పిల్లల్లో మానసిక అనారోగ్యాలు కలుగుతున్నాయి.

ప్రపంచ అత్యంత కాలుషిత దేశాలు:

ప్రపంచంలోనే అత్యంత కాలుష్య దేశంగా బంగ్లాదేశ్ (సగటు పిఎమ్2.5 గాఢత 79.9 మైక్రోగ్రామ్స్ పర్ క్యూబిక్ మీటర్) నిలుస్తున్నది. తరువాత స్థానాల్లో పాకిస్తాన్(సగటు పిఎం2.5 విలువ 73.7), ఇండియా(54.4), తజకిస్థాన్(49.0), బుర్కినా ఫాసో(46.6), ఇకాక్(43.8), యూఏఈ (43.0), నేపాల్(42.4) లాంటి దేశాలు కాలుషిత ప్రాంతాలుగా పేరు తెచ్చుకుంటున్నాయి. అత్యంత కలుషిత ప్రాంతాలుగా పేరొందిన దేశాలు సత్వరమే కాలుష్య కట్టడి చర్యలు తీసుకోవాలని, లేని యెడల ప్రజల జీవితకాలం తగ్గుతుందని, ప్రజారోగ్యం మంటగలుస్తుణదవి నిపుణులు సూచిస్తున్నారు.

ప్రపంచ అత్యంత కాలుషిత నగరాలు:

29 నవంబర్ 2024 వివాహ ప్రకారం అత్యంత కాలుషిత నగరాల జాబితాలో లాహోర్(పాకిస్థాన్), ఢిల్లీ(భారత్), ఢాకా(బంగ్లాదేశ్), హనోయ్(వియత్నామ్), కోల్‌కతా(భారత్), కాట్మండూ(నేపాల్), దుబాయ్(యూఏఈ), జకార్తా(ఇండోనేషియా), సరజెవో(బోస్నియా), కరాచీ(పాకిస్థాన్) పట్టణాలు చోటు దక్కించుకున్నాయి.

ప్రపంచ అత్యల్ప కలుషిత పట్టణాలు:

ఏయిర్ క్వాలిటీ ఇండెక్స్ వివరాల ప్రకారం నవంబర్ 21, 2024న ప్రపంచంతో అత్యంత కాలుషిత నగరాల జాబితాలో బ్రసెల్(బ్రెజిల్), రోమ్(ఇటలీ), స్కోప్జే(నార్త్ మెసిడోనియా), వాంకోవర్(కెనడా), లైయాన్(ఫ్రాన్స్), కీవ్(ఉక్రెయిన్), మిన్నిపోలీస్(యూఎస్ఏ), సిడ్నీ(ఆస్ట్రేలి యా), చికాగో(యూఎస్ఏ), టొరొంటో(కెనడా)లు చోటు దక్కించుకున్నాయి.

అత్యంత కాలుషిత భారత నగరాలు:

సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వివరాల ప్రకారం నవంబర్ తివరి వారంలో అత్యంత కాలుష్య నగరంగా దేశ రాజధాని న్యూఢిల్లీ కీర్తి గడిస్తున్నది. దాని తర్వాత స్థానాల్లో హజీపూర్, చర్కీ ధద్రీ, హిస్సార్, సింగ్రౌలీ, భివానీ, రోహతక్ పట్టణాలులు నిలిచాయి. ఢిల్లీలో ప్రతి ఏట దాదాపు 12 శాతం మరణాలకు కారణం గాలి కాలుష్యాన్ని తేలింది.

భారత్‌లో అత్యల్ప కాలుషిత నగరాలు:

సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వివరాల ప్రకారం 26 నవంబర్ 2024న అత్యంత శుద్ధ గాలిని అందించే నగరాల జాబితాలో మదికెరీ(కర్నాటక), ఐజ్వాల్ (మిజోరామ్), విజయపురి (కర్నాటక), కన్నూర్(కేరళ), షిల్లాంగ్(మేఘాలయా), చమరజనగర్(కర్నాటక), బాల్కోట్(కర్నాటక), కలబురగీ(కర్నాటక), నాగాఎ(అస్సాం), కోలార్(కర్నాటక) నగరాలు తొలి 10 స్థానాలు దక్కించుకున్నాయి.

అత్యంత కాలుషిత తెలంగాణ/ఏపీ పట్టణాలు:

తెలంగాణలోని అత్యంత కలుషిత నగరాల జాబితాలో హైదరాబాదు, సంగారెడ్డి, గడ్డి అన్నారం, కుతుబుల్లాపూర్, ఉప్పల్ కలన్, శేర్‌లింగంపల్లి చోటు దక్కించుకున్నాయి.

ఏపీలో అత్యంత కలుషిత నగరాల జాబితాలో విశాఖపట్నం, అక్కరంపల్లి, యనమలకుదురు, తిరుపతి, విజయవాడ, చిత్తూరు చోటు దక్కించుకున్నాయి.

తెలంగాణలో అత్యల్ప కలుషిత నగరాల్లో సిద్ధిపేట, గుండ్లపోచమ్‌పల్లి, నిజామాబాదులు ప్రముఖంగా గుర్తించబడినవి. అత్యల్ప కలుషిత ఏపి నగరాల జాబితాలో అనంతపూర్, విజయవాడ, అమరావతి, వెములూరు, యనెలకుదురు, అక్కెనపల్లి, తిరుపతి, చిత్తూరు, చిన్నచౌక్, విశాఖపట్నం జాబితాలో ఉన్నాయి.

– డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు.

– హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హన్మకొండ, డిసెంబర్ 12:(నేటినిజం ప్రతినిధి) ఇందిరమ్మ

ఇండ్లు పథకానికి సంబంధించి సందేహాలు నివృత్తి చేసేందుకు, ఫిర్యాదుల స్వీకరణకు సంబంధించిన వివరాల కోసం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావిణ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 1800425115 ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ అన్ని పని దినాల లో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తుందన్నారు. ఈ నెల 16వ తేదీ నుండి ఈ టోల్ ఫ్రీ నెంబర్ పంకచేస్తుందన్నారు. ఇందు కుగాను 2బి హెచ్ కె జిల్లా నోడల్ అధికారులుగా శ్రీ నివాసులు, 2బి హెచ్ కె మేనేజర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ ఇంజనీర్ రమాదేవి సందేహాలను నివృత్తి చేస్తారని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు.

అక్రమ కలప పట్టివేత..

ఆదిలాబాద్, డిసెంబర్ 12: మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని ఇందనపెల్లి రేంజులోని కవ్వాలకు చెందిన ముస్తాక్ ఇంట్లో రూ.3వేల అక్రమ టేకు ఫర్నిచర్ తో పాటు విద్యుత్ మోటారును, కోత రంపాలను అటవీ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు.

ముందుగా అందిన సమాచారం మేరకు ఇందనపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఫారెస్ట్ సెక్షన్, బీట్ ఆఫీసర్లు కృష్ణారావు, హనుమంతరావు, రవి, ముజిబోద్దీన్, అమృత రావు, బేస్ క్యాంపు సిబ్బంది కవ్వాలకు వెళ్లి ముస్తాక్ ఇంట్లో సోదాలు చేయగా, ఆ ఫర్నిచర్, రంపం, విద్యుత్ మోటర్ లభించింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రేంజర్ తెలిపారు.

భారత రాష్ట్రపతి జనరల్ అశోక్ రాజ్ సిగ్దేల్‌కు గౌరవ ర్యాంక్ ఆఫ్ ఇండియన్ ఆర్మీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:ఈరోజు (డిసెంబర్ 12, 2024) రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ప్రత్యేక ఆవిష్కరణ కార్యక్రమంలో భారత రాష్ట్రపతి, శ్రీమతి ద్రౌపది ముర్ము, నేపాలీ ఆర్మీ, ఆర్మీ స్టాఫ్ చీఫ్ సుప్రబల్ జనసేవశ్రీ జనరల్ అశోక్ రాజ్ సిగ్దేల్‌కి గౌరవ ర్యాంక్ ఆఫ్ ఇండియన్ ఆర్మీని ప్రదానం చేశారు.) అతని ప్రశంసనీయమైన సైనిక పరాక్రమం మరియు మరింత ముందుకు సాగడానికి అపరిమితమైన సహకారం కోసం భారతదేశంతో నేపాల్ సుదీర్ఘమైన మరియు స్నేహపూర్వక అనుబంధాన్ని పెంపొందించడం

మధ్య ఆసియాలో నవతరం చెంతకు చేరుకొనేందుకు ప్రయత్నాలు చేసి తీరాలి: ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:మనం దిగ్గజ నటుడు శ్రీ రాజ్ కపూర్ శత జయంతిని ఒక ఉత్సవంలా జరుపు కోనున్న తరుణంలో కపూర్ కుటుంబ సభ్యులతో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మనసారా మాట్లాడారు. ఈ ప్రత్యేక సమావేశం భారతీయ చలనచిత్ర రంగానికి శ్రీ రాజ్ కపూర్ అందించిన అనన్య సేవలతోపాటు చిరస్థాయిగా నిలిచే ఆయన వారసత్వాన్ని సైతం సమ్మానించేదిగా ఉంది. ఈ సందర్భంగా కపూర్ కుటుంబ సభ్యులతో ప్రధాని అరమరికలు లేకుండా మాట్లాడారు.

శ్రీ రాజ్ కపూర్ శతజయంతి ఉత్సవాలను త్వరలో నిర్వహించుకోనున్న సందర్భంగా కపూర్ కుటుంబంతో భేటీ కావడానికి ప్రధానమంత్రి తన అమూల్య కాలాన్ని వెచ్చించినందుకు శ్రీ రాజ్ కపూర్ కుమార్తె రీమా కపూర్ ప్రధానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఆమె శ్రీ రాజ్ కపూర్ సినిమా పాటలోని కొంత భాగాన్ని పాడి వినిపించారు. ఈ సమావేశంలో కపూర్ కుటుంబానికి శ్రీ మోదీ పంచిన ప్రేమను, వాత్సల్యాన్ని, ఆదరణను పూర్తి భారతదేశం గమనిస్తోందని ఆమె అన్నారు. కపూర్ కుటుంబ సభ్యులకు ప్రధాని స్వాగతం పలికారు. శ్రీ రాజ్ కపూర్ విశిష్ట సేవలను ఆయన ప్రశంసించారు.

శ్రీ రాజ్ కపూర్ శత జయంతి ఉత్సవాలు భారతీయ చలనచిత్ర పరిశ్రమ సువర్ణభరిత యాత్రాగాథకు సంకేతంగా నిలుస్తాయని శ్రీ మోదీ అభివర్ణించారు. 'నీల్ కమల్' సినిమాను 1947లో రూపొందించారు, ప్రస్తుతం మనం 2047 వైపు పయనిస్తున్నాం, ఈ 100 సంవత్సరాల్లో తోడ్పాటు మహత్తరమైంది అని శ్రీ మోదీ అన్నారు. దౌత్య సంభాషణల్లో 'సాఫ్ట్ పవర్' అనే మాట వినపడుతూ ఉంటుందని శ్రీ మోదీ ప్రస్తావిస్తూ, ఈ పదం పుట్టక మునుపే శ్రీ రాజ్ కపూర్ భారతదేశంలో 'సాఫ్ట్ పవర్'ను సగర్వంగా నిలబెట్టారని శ్రీ మోదీ ప్రధానంగా చెప్పారు. భారతదేశానికి సేవలు చేయడంలో శ్రీ రాజ్ కపూర్ అందించిన విస్తృత తోడ్పాటుకు ఇది ఒక నిదర్శనమని ప్రధాని అన్నారు.

ఎన్నో సంవత్సరాలు గడిచినా శ్రీ రాజ్ కపూర్ ఇప్పటికీ మధ్య ఆసియా ప్రజలను మంత్రముగ్ధులను చేస్తున్నారని ప్రధాన మంత్రి చెబుతూ, ఒక చలనచిత్రాన్ని రూపొందించాల్సిందిగా కపూర్ కుటుంబానికి విజ్ఞప్తి చేశారు. ఆ చిత్రాన్ని ప్రత్యేకించి మధ్య ఆసియా ప్రేక్షకలోకాన్ని దృష్టిలో పెట్టుకొని రూపొందించాలని ఆయన అన్నారు. వారి జీవనంపై శ్రీ రాజ్ కపూర్ ప్రభావం ఎంతో ఉందని ప్రధాని చెప్పారు. భారతీయ సినిమాకు మధ్య ఆసియాలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి; ఈ అవకాశాలను వినియో గించుకోవాల్సిన అవసరం ఉందని కపూర్ కుటుంబానికి శ్రీ మోదీ స్పష్టం చేశారు. శ్రీ రాజ్ కపూర్‌ను గురించి చాటిచెప్పే ఒక చలనచిత్రాన్ని తీయా లని, ఆ చిత్రం మధ్య ఆసియాలో నవతరం ప్రేక్షకుల చెంతకు చేరేటట్టు మనం తప్పక ప్రయత్నించాలని, ఒక లంకెలా ఉండేటట్లుగా ఆ చిత్రాన్ని తీర్చిదిద్దాల్సిందిగా ప్రధాని కోరారు.

ప్రపంచం నలుమూలల నుంచి తమపై కురుస్తున్న ప్రేమ, ప్రతిష్టల్లో తడిసిముద్దవుతున్నామన్న భావనను రీమా కపూర్ వ్యక్తం చేస్తూ, శ్రీ రాజ్ కపూర్‌ను 'సాంస్కృతిక దూత' అని పిలవొచ్చన్నారు. అదే సందర్భంలో, ప్రధానమంత్రి భారతదేశానికి ఒక 'గ్లోబల్ అంబాసిడర్'గా ఉంటున్నారని ఆమె ప్రశంసించారు. ప్రధానిని చూసుకొని కపూర్ కుటుంబసభ్యులంతా గర్విస్తున్నారని ఆమె అన్నారు. ప్రస్తుతం దేశం కీర్తి గొప్ప శిఖర స్థాయిలకు ఎదిగిందని శ్రీ మోదీ ఉద్ఘాటిస్తూ, యోగను ఒక ఉదాహరణగా ప్రస్తావించారు. ప్రపంచ దేశాలన్నిటా యోగపై చర్చించుకొంటున్నారని ఆయన చెప్పారు.

ఇతర దేశాల నేతలతో తాను సమావేశమైనప్పుడు యోగను గురించి, యోగ ప్రాముఖ్యాన్ని గురించి వారితో తాను చర్చించినట్లు కూడా ఆయన తెలిపారు.

పరిశోధన చేయడమనే పని చాలా ఆసక్తిని రేకెత్తించే అంశమని ప్రధానమంత్రి చెబుతూ ఎన్నో విషయాల్ని నేర్చుకొనే అవకాశాన్నిచ్చే ఈ ప్రక్రియను పరిశోధనలో నిమగ్నమైన వ్యక్తి ఆస్వాదిస్తారని పేర్కొన్నారు. శ్రీ రాజ్ కపూర్‌పై పరిశోధన చేసి ఒక చలనచిత్రాన్ని రూపొందించిన ఆయన మనుమడు శ్రీ అర్మాన్ జైన్‌కు ఆ సినిమా తాతయ్య జీవన యాత్ర అనుభూతు లను గురించి తెలుసుకొనే అవకాశాన్ని ప్రసాదించిందని ప్రధాని అన్నారు. శ్రీ అర్మాన్ జైన్‌ను ఆయన అభినందిం చారు.

సినిమాకు ఉన్న శక్తిని శ్రీ మోదీ గుర్తుకు తెచ్చుకొంటూ, ఢిల్లీలో జరిగిన ఎన్నికలలో ఇదివరకటి జన్ సంఘ్ పార్టీ ఓటమి పాలైన సంఘటనను ప్రస్తావించారు. అప్పుడు నేతలందరూ కలిసి శ్రీ రాజ్ కపూర్ సినిమా 'ఫిర్ సుబహ్ హోగీ'ని చూద్దామని నిర్ణయించుకొన్నారని ప్రధాని తెలిపారు. 'ఫిర్ సుబహ్ హోగీ' అనే మాటలకు ఉదయం మళ్లీ వస్తుందని అర్థం. పార్టీ ఇప్పుడు మళ్ళీ ఉదయాన్ని చూసింది అని ఆయన అన్నారు. చైనాలో తాను పర్యటించిన ప్పుడు అక్కడ వినిపించిన ఒక పాట రికార్డింగును శ్రీ రిషి కపూర్‌కు పంపించానని, ఆ పాటను విని శ్రీ రిషి కపూర్ మురిసిపోయారని కూడా శ్రీ మోదీ గుర్తుచేశారు.

శ్రీ రాజ్ కపూర్‌ను గుర్తుకు తెస్తూ ఒక కార్యక్రమాన్ని కపూర్ కుటుంబం ఈ నెల 13, 14, 15 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ప్రధానికి శ్రీ రణ్‌బీర్ కపూర్ చెప్పారు. ఈ విషయంలో సాయపడినందుకు కేంద్ర ప్రభుత్వానికి, ఎన్ఎఫ్‌డీసి, ఎన్ఎఫ్ఏఐకి శ్రీ రణ్‌బీర్ కపూర్ ధన్యవాదాలు తెలియజేశారు. శ్రీ రాజ్ కపూర్‌కు చెందిన 10 చలన చిత్రాలను కపూర్ కుటుంబం మెరుగుపరిచి అందజేసిందని, వాటిని భారతదేశమంతటా సుమారు 40 నగరాలలో 160 థియేటర్ల ప్రదర్శించనున్నారని శ్రీ రణ్‌బీర్ కపూర్ వివరించారు. ప్రీమియర్ షోను డిసెంబరు 13న ముంబయిలో నిర్వహించనున్నట్లు ప్రధానికి తెలియజేస్తూ, ఈ కార్యక్రమానికి తరలిరావల్సిందిగా యాష్ చలనచిత్ర పరిశ్రమను తాము ఆహ్వానించామన్నారు.

అంతరిక్ష రంగంలో 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ప్రయత్నాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:భారతదేశం యొక్క స్పేస్ విజన్ 2047లో పేర్కొన్న లక్ష్యాలను సాధించడానికి భారత ప్రభుత్వం గణనీయమైన ప్రయత్నాలు చేస్తోంది. ఈ ప్రయత్నాలు సాంకేతిక పురోగతు లు, అంతర్జాతీయ భాగస్వామ్యాలు, ప్రైవేట్ ఆటగాళ్ల భాగస్వామ్యాన్ని పెంచడం మరియు అంతరిక్ష అన్వేషణ మిషన్లను ముందుకు తీసుకెళ్లడంపై దృష్టి సారించాయి. భారత ప్రభుత్వం 2020లో అంతరిక్ష కార్యకలాపాల్లో భారతీయ ప్రైవేట్ రంగం భాగస్వామ్యాన్ని అనుమతించేందుకు అంతరిక్ష రంగ సంస్కరణలను చేపట్టింది. ఈ సంస్కరణల్లో భాగంగా, ఇన్-స్పేస్, ఇస్రో మరియు ఎన్ఎస్ఐఎల్ వంటి వివిధ సంస్థల పాత్రలను ప్రభుత్వం వివరించింది.

భారత ప్రభుత్వం స్పేస్ విజన్ 2047ను ప్రకటించింది, ఇది 2035 నాటికి భారతీయ అంతరిక్ష స్టేషన్ ని స్థాపించడం మరియు 2040 నాటికి చంద్రునిపై ఒక భారతీయుడిని ల్యాండింగ్ చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. దీని కోసం ప్రభుత్వం నాలుగు ముఖ్యమైన ప్రాజెక్టులను ఆమోదించింది

: గగన్‌యాన్ ఫాలో- ఆన్ మిషన్లు మరియు ఃయా 1వ మాడ్యూల్ ఏర్పాటు 2028 నాటికి, నెక్స్ట్ జనరేషన్ శాటిలైట్ లాంచ్ వెహికల్ అభివృద్ధి (రీ-యూజబుల్ తక్కువ-ధర లాంచ్ వెహికల్) 2032 నాటికి, చంద్రయాన్-4, 2027 నాటికి, చంద్రునిపై విజయవంతంగా దిగిన తర్వాత భూమికి తిరిగి రావడానికి సాంకేతికతలను అభివృద్ధి చేయడానికి మరియు ప్రదర్శించడానికి మరియు చంద్రుని నమూనాలను కూడా సేకరించడానికి మరియు వీనస్ ఆర్బిటర్ మిషన్ ద్వారా 2028, శుక్రుని ఉపరితలం మరియు ఉప ఉపరితలం, వాతావరణ ప్రక్రియలు మరియు శుక్రునిపై సూర్యుని ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి వాతావరణం.

స్పేస్ విజన్ 2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అనేక అభివృద్ధి డొమైన్‌లను ఏకీకృతం చేస్తూ, అంతరిక్ష శాస్త్ర అన్వేషణ మిషన్‌ల కోసం డిపార్ట్‌మెంట్ రోడ్‌మ్యాప్‌ను రూపొందించింది. రోడ్‌మ్యాప్‌లోని ప్రధాన మైలురాళ్లు క్రిందివి: 2028 నాటికి 1వ మాడ్యూల్ భారతీయ అంతరిక్ష స్టేషన్ ప్రారంభం, స్థాపన 2035 నాటికి పూర్తి ఃయా, ఇండియన్ మూన్ ల్యాండింగ్ నాటికి 2040.

ఈ దిశగా, గగన్‌యాన్ ఫాలో-ఆన్ మిషన్‌లు మరియు 2028 నాటికి భారతీయ అంతరిక్ష స్టేషన్ యొక్క 1వ మాడ్యూల్‌ను ఏర్పాటు చేయడం, నెక్స్ట్ జనరేషన్ శాటిలైట్ లాంచ్ వెహికల్ అభివృద్ధి (రీ-యూజబుల్ తక్కువ) అనే నాలుగు కొత్త ప్రాజెక్టులకు ప్రభుత్వం నుండి డిపార్ట్‌మెంట్ అనుమతులు పొందింది. -కస్ట్ లంచ్ వెహికల్) 2032 నాటికి, చంద్రయాన్-4 2027 నాటికి, అభివృద్ధి చేయడానికి మరియు చంద్రునిపై విజయవంతంగా దిగిన తర్వాత భూమికి తిరిగి రావడానికి సాంకేతికతలను ప్రదర్శించండి మరియు 2028 నాటికి చంద్రుని నమూనాలను మరియు వీనస్ ఆర్బిటర్ మిషన్ ని సేకరించి, శుక్ర ఉపరితలం మరియు భూగర్భం, వాతావరణ ప్రక్రియలు మరియు శుక్ర వాతావరణంపై సూర్యుని ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి.

గ్రూప్ - 2 పరీక్ష నిర్వహణకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి

–అదనపు కలెక్టర్ నగేష్

మెదక్, డిసెంబర్ 12:జిల్లాలో గ్రూప్ - 2 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు.గురు వారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో , అడిషనల్ ఎస్పీ మహేందర్ , డిఆర్ఓ భుజంగరావు, మెదక్ ఆర్డీఓ రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జైచంద్ర రెడ్డి, ప్రిన్సిపల్ హుస్సేన్ లతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్× గ్రూప్ - 2 పరీక్ష నిర్వహణ, బయోమెట్రిక్ విధానంపై చీఫ్ సూపరింటెండెంట్ లు, ఐడెంటిఫికేషన్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ లు, డిపార్టుమెంటల్ అధికారులు, లోకల్, జాయింట్ రూట్ అధికారులు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ లతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. (783) గ్రూప్-2 పోస్టులకు గాను నాలుగు పేపర్ల వారీగా ఈ నెల 15వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ - 1 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ - 2 పరీక్ష, అలాగే 16వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ - 3 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ - 4 పరీక్ష జరగనుందని తెలిపారు. జిల్లాలో మొత్తం (5,855) మంది అభ్యర్థులు (16) పరీక్ష కేంద్రాల్లో ఈ గ్రూప్-2 పరీక్షకు హాజరుకానున్నట్లు వివరించారు. మెదక్-11, నర్సాపూర్ -03,అలాగే చీఫ్ సూపరింటెండెంట్ లు (16), డిపార్ట్మెంటల్ అధికారులు (16), అబ్జర్వర్ లు (16), ఫ్లయింగ్ స్క్వాడ్ లు (5), బయోమెట్రిక్ అధికారులు (44), ఐడెంటిఫికేషన్ అధికారులు (58), ఐదు రూట్లలో 05 లోకల్, జాయింట్ రూట్ అధికారులను నియమించినట్లు తెలిపారు. వంద శాతం బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. పరీక్ష హాల్లో పరీక్ష ప్రారంభానికి ముందే ఓఎంఆర్ షీట్ పై ఇన్విజిలేటర్ లు పరీక్షార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఓఎంఆర్ షీట్ లో అత్యంత జాగ్రత్తగా అభ్యర్థులు వారి వివరాలను కేటాయించిన ఆయా బ్లాక్‌ల్లో తప్పులు లేకుండా నమోదు చేసేలా చూడాలని తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. . పరీక్ష కేంద్రాలను సంబంధిత అధికారులు సందర్శించి, మౌలిక వసతులను కల్పించాలని, నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని, ఆర్టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉంచాలన్నా రు.పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ కిట్, సిబ్బంది అందుబాటులో ఉండాలని, పరీక్ష పేపర్లు, ఓఎంఆర్ షీట్ లను పకడ్బందీగా, తగిన జాగ్రత్త చర్యల నడుమ తప్పనిసరిగా ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు తరలించాలని, ఎటువంటి పొరపాట్లు కు తావులేకుండా సమయానుకూలంగా వ్యవహరించా లన్నారు. ఇన్విజిలేటర్ లతో సమావేశాలను ఏర్పాటు చేయాలని, సెంటర్ లలో సీసీ కెమెరాల పని తీరును సరిచూసుకో వాలని, అభ్యర్థుల హాల్ టికెట్, గుర్తింపు పొందిన ప్రభుత్వ ఐడీ కార్డును సరిగా చూడాలని, నిర్దేశించిన రూట్ లలో మాత్రమే ప్రశ్న పత్రాలు, ఓఎంఆర్ పత్రాలను తీసుకొని వెళ్ళాలని, పోలీసు బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్ లు, ఫ్లయింగ్ స్క్వాడ్ లు, రూట్ అధికారులు, అబ్జర్వర్ లు, ఐడెంటిఫికేషన్ అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మహేందర్ మాట్లాడుతూ పరీక్ష సమయానికి ఃఐ.ా-160 (భారతీయ న్యాయ సమితి) సెక్షన్ అమల్లో ఉంటుందని,పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తామన్నారుఅభ్యర్థులకు జిల్లా అదనపు కలెక్టర్ కీలక సూచనలుఅభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా గ్రూప్-2 హాల్ టికెట్ లను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. పరీక్షార్థులు హాల్ టికెట్ ను ఏ4 సైజ్ పేపర్ లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ తాజా పాస్ పోర్టు ఫోటోను అతికించాలన్నారు. డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్ పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే, అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపల్ అటెస్ట్‌తో మూడు పాస్ పోర్టు ఫోటోలతో పాటు వెబ్ సైట్ లో పొందుపరిచిన డ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్ కు అందించాలని తెలిపారు.పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని, పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, అభరణాలు ధరించ రాదని సూచించారు. పరీక్షార్థులు మెహిందీ, తాత్కాలిక టాటూలను వేసుకోరాదని స్పష్టం చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ ను, బ్లూ (లేదా) బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటు గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకెళ్లా లని సూచించారు. పరీక్ష సమయ పాలనకు సూచికగా ప్రతీ అర్ధగంట కోసారి బెల్ మోగుతుందని తెలిపారు. అదే విధంగా మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని, ప్రశాంత వాతావరణ ంలో పరీక్షలు రాసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.అంతకుముందు బయో మెట్రిక్ విధానంపై అధికారులు, ఇన్విజిలేటర్ లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు.అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 9908696575 టోల్ ఫ్రీ నంబరులో సంప్రదించి, వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు.ఈ సమీక్ష సమావేశంలో టీజీపీఎస్సీ రూట్ ఆఫీసర్, స్పెషల్ అబ్జర్వర్ శ్రీధర్ , డిపిఓ యాదయ్య,, ఇంటర్మీడియట్ ఆఫీసర్ మాధవి, మెప్మా పీడీ ఇందిరా, డిడి ట్రైబల్ వెల్ఫేర్ నీలిమ,పోలీసు శాఖ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆలయ అభివృద్ధికి సహకరించండి.. కేంద్ర మంత్రికి కేశినేని వినతి

అమరావతి, డిసెంబర్ 12:అమరావతి రాజధాని ప్రాంతంలోని అతిపెద్ద, ప్రాచీన దేవాలయం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం అభివృద్ధికి ప్రసాద్ పథకం కింద రూ.100 కోట్లు మంజూరు విషయంపై కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ ను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆయన నివాసంలో గురువారం కలిశారు.

కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ కి ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించడంతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహుకరించారు. అనంతరం కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ తో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం అభివృద్ధి అంశంపై మరోసార

డిసెంబరు 13న ఉత్తరప్రదేశ్‌లో ప్రధానమంత్రి పర్యటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ డిసెంబరు 13న ఉత్తరప్రదేశ్‌ను సందర్శించనున్నారు. ఆయన ప్రయాగ్‌రాజ్‌కు వెళ్ళి, మధ్యాహ్నం సుమారు 12 గంటల 15 నిమిషాలకు సంగమ్ స్థలానికి చేరుకొని పూజ, దర్శనం కార్యక్రమాల్లో పాలుపంచుకొంటారు. మధ్యాహ్నం దాదాపు 12 గంటల 40 నిమిషాలకు అక్షయ వట వృక్షానికి పూజచేసి, ఆ తరువాత హనుమాన్ మందిర్, సరస్వతీ కూప్‌లో దర్శనం, పూజాది కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం ఇంచుమించు ఒంటిగంటన్నరకు ఆయన మహాకుంభ్ ప్రదర్శన స్థలాన్ని చేరుకొని, ఆ ప్రదేశమంతా కలియతిరుగుతారు. ఈ కార్యక్రమం పూర్తయిన తరువాత, మధ్యాహ్నం సుమారు 2 గంటలకు రూ.6670 కోట్లకు పైగా విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రయాగ్‌రాజ్‌లో ప్రారంభిస్తారు.

మహాకుంభ్ 2025ను దృష్టిలో పెట్టుకొని పూర్తి చేసిన వివిధ ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించనున్నారు. వీటిలో 10 కొత్త రోడ్ ఓవర్ బ్రిడ్జ్‌లు (ఆర్‌ఓబీస్) లేదా ఫ్లైఓవర్లు, శాశ్వత స్నాన ఘట్టాలు, నదీముఖానికి చేర్చే రహదారులు, తదితర ప్రాజెక్టులు భాగంగా ఉన్నాయి. ప్రయాగ్‌రాజ్‌కు చేరుకోవడానికి ఎలాంటి ఇబ్బంది ఎదురవకూడదనే ఉద్దేశంతో అక్కడ మౌలిక సదుపాయాలను పెంచడానికి ఉద్దేశించిన వివిధ రహదారి ప్రాజెక్టులివి.

'స్వచ్ఛ గంగ, 'నిర్మల గంగ' భావనకు కట్టుబడ్డ ప్రధానమంత్రి, ఆ దృక్పథంలో భాగంగా గంగానదికి దారితీస్తున్న చిన్న కాలవలను వేరే చోట్లకు మళ్ళించేందుకు, ఆ కాలవల నీటిని శుద్ధి చేసేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టుల్ని కూడా ప్రారంభించనున్నారు. దీనితో, ఇక కలుషిత జలాన్ని నదిలోకి పంపించడానికి ఆస్కారమంటూ ఉండదు. తాగునీటికి, విద్యుత్తుకు సంబంధించిన వివిధ మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులను కూడా ప్రధాని ప్రారంభిస్తారు.

భరద్వాజ్ ఆశ్రమ్ కారిడార్, శృంగ్‌వేర్పూర్ ధామ్ కారిడార్‌లతోపాటు ఇతర ప్రధాన దేవాలయ కారిడార్లను ప్రధాని ప్రారంభించనున్నారు. ఈ ప్రాజెక్టులు భక్తులకు మెరుగైన సంధాన సదుపాయాన్ని సమకూర్చడంతోపాటు ఆధ్యాత్మిక ప్రధాన పర్యటనకు ఊతాన్ని ఇస్తాయి.

కుంభ్ నహాయక్ (ఐబీఎఎస్ట్ రాజీస్ట్ర'ంఎ'ఎజీన)అనే చాట్‌బాట్ ను కూడా ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు. ఇది మహాకుంభ్ మేళా 2025కు సంబంధించి భక్తులకు మార్గదర్శనం చేయడంతో పాటు కార్యక్రమాలకు సంబంధించిన తాజా సమాచారాన్ని అందిస్తుంటుంది.

పారిశ్రామికవేత్తలకు మనో ధైర్యం కల్పించండి ..

-కొత్త పరిశ్రమల స్థాపనకు కృషి చేయండి - చంద్రబాబు

-ఉద్యోగాల కల్పన చాలా ప్రధానమైన అంశం
-వచ్చే సమావేశానికి ఒక్కో జిల్లాలో ఎన్ని ఉద్యోగాలు కల్పించామనే వివరాలతో రావాలి
-నియోజకవర్గానికి ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు ప్రక్రియ వేగవంతం చేయాలి
-రైతులను భాగస్వాములను చేయండి.
- అంతిమ లబ్దిదారులుగా వారుండేలా ప్రోత్సహించాలి
-పరిశ్రమలకు అనుమతులిచ్చే విషయంలో అసలత్వం తగదు.
-గతంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే పారిశ్రామికవేత్తలు భయపడ్డారు.
-ఇప్పుడు ఆ పరిస్థితి పోగొట్టి మళ్లీ అనుకూల వాతావరణం కల్పించాలి.

అమరావతి, డిసెంబర్ 12:ప్రతి జిల్లాలో ఎన్ని ఉద్యోగాలు కల్పించామనేది ప్రాతిపదికగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా రెండో రోజు పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ ఆ శాఖ ప్రగతిపై ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనిపై సీఎం మాట్లాడుతూ.. 20 లక్షల ఉద్యోగాల కల్పన ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి జిల్లాలోనూ ఎన్ని పెట్టుబడులు వస్తున్నాయి.. వచ్చిన పెట్టుబడుల ద్వారా ఎన్ని ఉద్యోగాలు కల్పించామనే అంశాలపై దృష్టిపెట్టాలన్నారు. ప్రతి జిల్లా కలెక్టరు రాబోయే కలెక్టర్ల సదస్సుకు దీనిపైన స్పష్టమైన వివరాలతో రావాలని సూచించారు. పెట్టుబడులకు సంబంధించి జిల్లాలో నిర్వహించాల్సిన సమావేశాల పట్ల కలెక్టర్లు శ్రద్ధక బరచకపోవడంపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. చిత్తూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాలు అసలు ఒక్క సమావేశం నిర్వహించకపోవడం సరికాదన్నారు. స్పీడ్ ఆఫ్ బిజినెస్ పనులు వేగవంతంగా చేయాలన్నారు.

రైతులను భాగస్వాములను చేయండి

జిల్లాల్లో పరిశ్రమలు నెలకొల్పడంలో, భూసేకరణలో రైతులను భాగస్వాములను చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతులందరూ కలిసి తమ భూములను ఒక ఇండస్ట్రియల్ పార్కుగా వారే అభివృద్ధి చేసుకుంటామని ముందుకొస్తే వారికి ప్రోత్సాహమివ్వాలని, రైతుల నుంచి పరిశ్రమల కొరకు భూములు సేకరించాల్సి వచ్చినప్పుడు వారిని భాగస్వాములను చేసి అంతిమంగా భూములిచ్చిన రైతులు ఎక్కువ లబ్ది పొందేలా కలెక్టర్లు వ్యవహరించాలన్నారు. దీనికి అమరావతి రాజధానికి చేపట్టిన భూ సేకరణను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

అనుమతుల జాప్యం తగదు

పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయడంలో అదికారులు, జిల్లా కలెక్టర్లు ఎంతమాత్రం జాప్యం ప్రదర్శించకూడదన్నారు. జాప్యం జరిగితే ఒక్కోసారి మనవద్ద పెట్టుబడి పెట్టడానికి వచ్చిన పరిశ్రమలు వెళ్లిపోయే ప్రమాదముంటుంది. కొన్ని పెద్ద, పెద్ద పరిశ్రమల స్థాపన ప్రతిపాదనలకు అనుమతులు ఆరు నెలలు, సంవత్సరం ఆలస్యమైతే కొన్నిసార్లు ఆ ప్రాజెక్టే సాధ్యం కాకుండా పోయే ప్రమాదముంటుందన్నారు.

అనుకూల వాతావరణం కల్పించాలి

గతంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే పారిశ్రామివేత్తలు బయపడే పరిస్థితులు నెలకొన్న విషయాన్ని సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. పరిశ్రమ పెట్టడానికి వచ్చిన వారిని గత ప్రభుత్వంలో బెదిరించారు. వారిని ఇబ్బందుల పాలు చేశారు. కొంతమంది పరిశ్రమలు పెట్టినవారు భయపడి పొరుగు రాష్ట్రాలకు పారిపోయారు. వారు పోతూ పోతూ మేం ఇక జన్మలో ఏపీలో పెట్టుబడులు పెట్టమని ఆవేదన వ్యక్తం చేస్తూ వెళ్లిన రోజులున్నాయని సీఎం చెప్పారు. ఇప్పుడిప్పుడే పరిస్థితిని గాడిలో పెడుతున్నాం. పెట్టుబడులు పెట్టడానికి ఏపీలో అనుకూల వాతావరణం కల్పిస్తున్నాం. అలాంటి అనుకూల వాతావరణాన్ని పునర్నిమించేందుకు జిల్లా కలెక్టర్లు కీలక పాత్ర పోషించాలన్నారు.

భూ సేకరణలో కలెక్టర్లదే కీలక పాత్ర: యువరాజ్

జిల్లాల్లో పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన భూ సేకరణకు సంబంధించి జిల్లా కలెక్టర్లదే కీలకపాత్ర అని పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యమని దీనికి అనుగుణంగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని కోరారు. ప్రతి కుటుంబానికో పారిశ్రామికవేత్త అనే నినాదంతో ప్రభుత్వం ముందుకెళుతోందని, దీనిని సాధించడంలో భాగంగా రాష్ట్రంలో ఎంఎస్ఎం ఈలపై సర్వే చేస్తున్నామని, అది జిల్లాల్లో సవ్యంగా జరిగేలా చూడాలని కోరారు. రాష్ట్రంలో 1.40 కోట్ల కుటుంబాలు న్నాయని, అలాగే 34 లక్షల ఎంఎస్ ఎంతఈలు ఉన్నాయన్నారు. దీనిపైన క్షేత్రస్థాయిలో సర్వే సరిగ్గా జరిగేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఐటీ పార్కుల కొరకు భూములు గుర్తించండి

రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఐటీ పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దీనికి సంబంధించి భూములు గుర్తించడానికి కలెక్టర్లు పనిచేయాలన్నారు. విశాఖపట్నంలోని మధురవాడ, కాపులుప్పాడలో 200 ఎకరాల్లో ఐటీ పార్కు ఏర్పాటు చేయనున్నామని, దీనికి సంబంధించిన స్థలాన్ని గుర్తించాలన్నారు. అలాగే మంగళగిరి లో ఐటీ పార్కు ఏర్పాటుకు కావాల్సిన 200 ఎకరాల స్థలం గుర్తించాల న్నారు. కడపలోని కొప్పర్తిలో ఎలక్ట్రానిక్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నామన్నారు. అలాగే తిరుపతిలో కూడా ఎలక్ట్రానిక్ తయారీ క్లస్టర్ కొరకు 500 ఎకరాల స్థలం గుర్తించే అంశంపైనా ఆ జిల్లా కలెక్టరు ప్రయత్నించాలని కోరారు. అలాగే తిరుపతి నగర పరిధిలో ఐటీ పార్కు ఏర్పాటుకు 50 ఎకరాల స్థలం కావాలన్నారు. తిరుపతిలో నేషనల్ ఇన్సిటిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (National Institute of Electronics and Information Technology –NIELIT) ఏర్పాటుకు అవసరమైన 15 ఎకరాల స్థలాన్ని కూడా వెంటనే గుర్తించాలని కోరారు.

డ్రాపవుట్స్ తగ్గించి.. ఎన్‌రోల్‌మెంట్ పెంచాలి.. నారా లోకేష్

అమరావతి, డిసెంబర్ 12:ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్ రోల్ మెంట్ పెరగాలని, జీరో డ్రాపవుట్స్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సచివాలయంలో కలెక్టర్ల సమావేశంలో మానవవనరుల శాఖపై సమీక్షలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ? గత ఐదేళ్లలో విద్యారంగాన్ని పట్టించుకోలేదని, రాబోయే ఐదేళ్లలో మౌలిక సదుపాయాలు, ఫలితాలపై దృష్టి సారించి ఏపీ మోడల్ విద్యావ్యవస్థ రూపకల్పనకు అధికారులంతా సదుంబిగించాలని పేర్కొన్నారు.

''ప్రభుత్వ స్కూళ్లలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కు, ఎకడమిక్ ఫలితాలకు పొంతన ఉండటం లేదు. పారదర్శకమైన విధానాలతో మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు చర్యలు తీసుకోవాలి. మౌలిక సదుపాయాలు, ఎకడమిక్ పెర్ఫార్మెన్స్ ను పొందుపరుస్తూ జిల్లాలవారీగా ప్రోగ్రెస్ రిపోర్ట్ కార్డులను అందజేస్తున్నాం. రాబోయే వంద రోజుల యాక్షన్ ప్లాన్ కు అనుగుణంగా అధికారులు దృష్టి సారించాలి.ముఖ్యంగా జిల్లా కలెక్టర్లు చిన్నారులకు అందించే మధ్యాహ్న భోజనంపై దృష్టి సారించాలి. పోషకవిలువలు కలిగిన పౌష్టికాహారం అం

దజేసేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. ఇందుకోసం లోకల్ మెనూతో మధ్యాహ్న భోజనం అందించే వెనులుబాటును కలెక్టర్లకు కల్పించాం. ఉన్నత విద్యలో కూడా హాస్టల్, భోజన సౌకర్యాలపై దృష్టిపెట్టాలి.ఇటీవల కాలంలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయి. హాస్టళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ, కనీస మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి. ఇందుకోసం ప్రతివారం విద్యార్థుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకునే విధానాన్ని చేపట్టాం. ఫీడ్ బ్యాక్ ఆధారంగా మెస్, సౌకర్యాల మెరుగుదలకు చర్యలు చేపట్టాలి.పాఠశాలలు, కళాశాలల్లో మత్తుపదార్థాల నివారణకు డ్రగ్స్ వద్దు బ్రో పేరుతో పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు చేపడుతు న్నాం. అన్ని స్కూళ్లు, కాలేజీల్లో ఈగల్ టీమ్స్, క్లబ్స్ ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావాలి. కేజీ టు పీజీ కరిక్యులమ్ ప్రక్షాళనను చర్యలు చేపడుతున్నాం.అపార్ ఐడీ విషయంలో కొన్ని సమస్యలు తలెత్తాయి. దీనివల్ల తల్లిదండ్రులు ఇబ్బంది పడ్డారు. సాంకేతిక సమస్యలు అధిగమించి పారదర్శకంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులంతా కృషిచేయాలి" అని మంత్రి లోకేశ్ కోరారు.

పౌరసత్వ జన్మహక్కును తొలిగించే ఆలోచనలో ట్రంప్ !

న్యూయార్క్ డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ నేవేస్);: అమెరికాలో జన్మించిన వారికి పౌరసత్వాన్ని ఇచ్చే విషయం తెలిసిందే. పేరెంట్స్‌కు పౌరసత్వం లేకున్నా.. అమెరికాలో పుట్టే పిల్లలకు పౌరసత్వం ఇస్తున్నారు. 150 ఏళ్ల నుంచి అమలులో ఉన్న ఆ రాజ్యాంగ హక్కును ఇప్పుడు కాబోయే అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తొలగించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. పౌరనత్వ జన్మహక్కు హాస్యాస్పదమైందని, జనవరి 20వ తేదీన బాధ్యతలు తీసుకున్న తర్వాత ఆ హక్కును ట్రంప్ కాలరాస్తారని భావిస్తున్నారు.బర్త్‌రైట్ సిటిజన్‌షిప్‌ను మార్చేస్తామని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ట్రంప్ తెలిపారు. దీనిపై తుది నిర్ణయం తీసుకునేందుకు ప్రజల వద్దకు వెళ్లాల్సి ఉంటుందని, కానీ ఏదో ఓ సందర్భంలో అంతం కావాలన్నారు. తొలి దశ అధ్యక్ష ఎన్నికల సమయంలోనూ పౌరసత్వ అంశాన్ని ప్రస్తావించారు. 14వ నవరణ ద్వారా పౌరనత్వ జన్మహక్కును రాజ్యాంగంలో పొందుపరిచారు. అమెరికా చట్టాల కింద ఆ హక్కును పటిష్టంగా అమలు చేస్తున్నారు.అయితే ఇప్పుడు ఆ చట్టాన్ని రద్దు చేయడం అంటే, చాలా న్యాయపరమైన చిక్కులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. పౌరసత్వ జన్మహక్కు వల్ల.. గర్భంతో ఉన్న విదేశీ మహిళలు.. అమెరికాలోకి ఎంటర్ అయి ఇక్కడ పిల్లలను ప్రసవించిన తర్వాత మళ్లీ వెళ్లిపోతున్నారని, అందుకే ఆ విధానాన్ని మార్చాలని ట్రంప్‌తో పాటు ఇతర పార్టీలు ఆలోచిస్తున్నాయి.

నాగబాబుకు సినిమాటోగ్రఫీ శాఖ..?

అమరావతి డిసెంబర్ 12 (ఎకేక్స్ ప్రెస్ న్యూస్);ప్రముఖ నటుడు, మెగా బ్రదర్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంలో కీలక పదవి వరించిన విషయం తెలిసిందే. ఏపీ కేబినెట్‌లో ఆయనకు చోటు లభించింది. నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుంటున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు రెండు రోజుల క్రితం ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఏ మంత్రిత్వ శాఖ కేటాయిస్తారనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ అంశం అటు సినీ, ఇటు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. అయితే, తాజాగా అందుతున్న సమాచారం మేరకు నాగబాబుకు సినిమాటోగ్రఫీ శాఖను కూటమి ప్రభుత్వం అప్పగించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం జనసేన పార్టీ నేత కందుల దుర్గేశ్ ఈ శాఖను నిర్వర్తిస్తున్నారు. దీంతోపాటు టూరిజం శాఖ కూడా దుర్గేశ్ వద్దే ఉంది. అయితే, దుర్గేశ్ నుంచి సినిమాటోగ్రఫీ శాఖను నాగబాబుకు అప్పగించాలని కూటమి ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. దుర్గేశ్ సొంత పార్టీ నేతే కావడంతో ఆయన నుంచి ఈ శాఖను నాగబాబుకు బదిలీ చేయడం సులభతరం అవుతుందనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఇక చిత్రపరిశ్రమకు చెందిన నాగబాబుకు ఈశాఖ కేటాయించడం వల్ల ఇటు ఇండస్ట్రీ, అటు ప్రభుత్వం మధ్య వారధిగా ఉంటారని అధిష్ఠానం భావిస్తున్నట్లు సమాచారం. అదే సమయంలో గనుల శాఖ ఇస్తారనే ప్రచారం కూడా జరుగుతోంది. ఈ అంశంపై మరో రెండు లేదా మూడు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

మెట్రో రైలుకు గ్రీన్ సిగ్నల్! స్పీడందుకోనున్న నిర్మాణ పనులు

-డీపీఆర్‌లు రెడీచేసిన ఏపీ సర్కారు
-కేంద్రం అనుమతించడమే ఆలస్యం
-రెండు దశల్లో రెండు కారిదార్లుగా పనులు
-100 శాతం నిధుల బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే
-భూ సేకరణ ఖర్చంతా రాష్ట్రం ఖాతాలో
-2,799 కోట్ల భారం భరిస్తామన్న ఏపీ ప్రభుత్వం
-విజయవాడ మెట్రోకు సూత్రప్రాయంగా ఆమోదం
-మొదటి, రెండు దశల పనులకు అనుమతి
-ఇప్పటికే క్షేత్రస్థాయిలో పనులకు శ్రీకారం

అమరావతి, డిసెంబర్ 4:బెజవాడ.. అంటే అదొక రాజకీయ వాడ. ఏపీలో రెండో ఆధ్యాత్మిక కేంద్రం. రెండు కొండల మధ్య అవతరించిన తొలి సాగునీటి ఆనకట్ట. జంటనగరాలకు వారధి ఈ బెజవాడ సొంతం. అంతే కాదు. మూడు కాలువలు.. మూడు ప్రధాన రోడ్ల నగరం. అభివృద్ధిలో ప్రభుత్వం ప్రాజెక్టులు ఊసే లేదు. కానీ ఏపీ రాష్ట్ర విభజన సమయంలో.. పునర్విభజన చట్టంలోబెజవాడ తెరమీదకు వచ్చింది. విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టు నిర్మాణం హామీ లభించింది. బెంజిసర్కిల్.. రామవరప్పాడు.. ప్రాంతాల్లో రోడ్ల రద్దీకి తెరపడిందని విజయవాడ నగర ప్రజలు అంతులేని ఆనందం వ్యక్తం చేశారు. కానీ, ఈ హామీ పదేళుగా ఊరింత దశలోనే జనానికి బహుదూరమైంది.

తాజాగా కూటమి ప్రభుత్వం మెట్రో ప్రాజెక్టుల పైళ్ల బూజు దులిపింది. విశాఖ పట్నం, విజయవాడ మెట్రో రైళ్ల డీపీఆర్ తయారీలో నిమగ్నమైంది. ఇక నూతన మెట్రో పాలసీలో రాష్ట్రాల్లోని ఏ నగరంలో మెట్రో రైలు అవసరమని భావిస్తే ఆ రాష్ట్ర ప్రభుత్వాలతో సంబంధం లేకుండానే కేంద్రం మెట్రో ప్రాజెక్టులను నిర్మించే అవకాశం ఉంటుంది. రాష్ట్ర పునర్విభజన చట్టంలో చోటు చేసుకున్న విజయవాడ.. విశాఖ మెట్రోలను పూర్తి చేయాల్సిన బాధ్యత కేంద్రానిదే. ఈ రెండు ప్రాజెక్టులను పట్టాలపై తీసుకురావటానికి కేంద్రం సమాయత్తం అవుతోంది. ఈ ఖర్చును పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరించేలా ప్రతిపాదనలను అధికారులు రూపొందించారు. ఈ రెండు మెట్రో ప్రాజెక్టుల పూర్తి ఖర్చు రూ. 42, 362 కోట్లు కాగా.. కేవలం భూ సేకరణ కోసం ఖర్చు మాత్రమే ఏపీ ప్రభుత్వం భరించనుంది.

విజయవాడ నగరం.. ఒక రకంగా మహానగరమే. కానీ ఇక్కడ భౌగోళిక పరిస్థితిని పరిశీలిస్తే.. ఈ నగరంలో మూడు ప్రధాన రోడ్లకు ఇరువైపులా నగరం విస్తరించింది. ఒకటి మహాత్మాగాంధీ రోడ్డు (బందరు రోడ్డు) , కారల్ మార్క్స్ రోడ్డు (ఏలూరు రోడ్డు).. ఇక కోల్కతా ..చెన్నై నేషనల్ హైవే. ఇది గుంటూరు, విజయవాడ జంట నగరాలకు వారధి. ప్రధానంగా ఆసియాలోనే పెద్ద పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ కేంద్రంగా రెండు కారిదార్ల నిర్మాణం తప్పని సరి . ఈ స్థితిలో ఏ రోడ్డుల్లో తొలి మెట్రో రైలు దూసుకుపోతుంది? ఏ రోడ్లను ఖరారు చేస్తారు? అనే ప్రశ్న ప్రజలను ఉవ్విళ్ళూరిస్తుంటే.. ఇక రియలర్టరు,, గత మూడు మాసాలుగా తమ బిజినెస్ ప్లానుల్లో బిజీ బిజీగా ఉన్నారు.

ఈ డీపీఆర్ లకు కేంద్రం అనుమతులు రాగానే తొలిదశ మెట్రో పనుల ప్రారంభానికి ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ సిద్ధంగా ఉంది. విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ (పీఎన్‌బీఎస్) నుంచి గన్నవరం వరకు 25.85 కిలోమీటర్లలో కారిదార్ 1 పనులు, పీఎన్‌ఎస్ నుంచి బందరు రోడ్డు మీదుగా పెనమలూరు వరకు 12.45 కిలోమీటర్లలో కారిదార్ 2 కలిపి మొత్తంగా 38. 40 కిలోమీటర్ల మేరకు మెట్రో పనులు ప్రారంభించాలని భావిస్తోంది. కేంద్రం నుంచి అనుమతులు రావటం తథ్యమని భావించిన ప్రభుత్వం తన కార్యాచరణలో వేగం పెంచింది. విజయవాడ, విశాఖ నగరాల్లో కార్పొరేషన్, పోలీసు, రెవెన్యూ, విద్యుత్, తదితర శాఖలతో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేస్తోంది. కారిదార్ మార్గంలో ఆయా శాఖలు తక్షణం చేయాల్సిన పనులను చర్చిస్తారు.

మెట్రో స్టేషన్లకు భూ సేకరణ పనుల్లోనే ప్రభుత్వానికి అసలు సమస్యలు తలెత్తే పరిస్థితి ఉంది. అది స్వల్పమే. ఎందుకంటే .. విజయవాడ, విశాఖ నగరాల్లో మెట్రో ప్రతిపాధిత ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ ఇప్పటికే జరిగింది. అటు పెనమలూరు నుంచి ఇటు గన్నవరం నుంచి విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ వరకూ సెంటర్ డివైడర్ పై పిల్లర్ల నిర్మాణ పనులకు ఇబ్బందులు లేవు. ఈ స్థితిలో భూసేకరణ కోసం వేచి చూడాల్సిన అవసరం లేదు. అందుకే టెండర్లు పిలిచి పనులు అప్పగించనున్నారు.

మెట్రో ప్రాజెక్టులు అవగానే విద్యుత్ తీగలు కనిపిస్తుంటాయి. పక్క రాష్ట్రాలైన హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలో విద్యుత్ తీగలతో కూడిన ప్రాజెక్టులే ఉన్నాయి. దేశవ్యాప్తంగా కూడా విధానం కొనసాగుతోంది ఒక్క కేరళ, ఆ తర్వాత మరో రాష్ట్రం తప్ప ఇంకెక్కడా లేదు. కాగా, విద్యుత్ తీగలు లేని మెట్రోల్లో దేశంలోనే మూడోదిగా విజయవాడ మెట్రోకు ప్రాధాన్యం దక్కనుంది. ఈ మెట్రోలో థర్డ్ విధానాన్ని అనుసరించాలని ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ భావిస్తోంది ఈ విధానంలో ట్రాక్ నుంచే విద్యుత్ తీసుకునే వెసులుబాటు ఉంటుంది. తీగలు ఎక్కడా కనిపించవు.

అమరావతి కారిదార్ లో 32 స్టేషన్లు ఉంటాయి. అన్ని స్టేషన్లు కలిపి 60 వరకు ఉంటాయి. కార్ కోచ్ లు నడుపుతారు. గన్నవరం వద్ద కోచ్ డిపో డిపోను ఏర్పాటు చేయనున్నారు. ఒక మెట్రో రైల్లో 400 నుంచి -450 మంది ప్రయాణించే వీలుంది. జక్కంపూడి వరకు కారిదారు? అక్కడ ఆర్థిక నగరం ఏర్పాటు నేపథ్యంలో 16 కిలో మీటర్ల మేర నిర్మిస్తారు. ఇలా అన్ని చర్చించి సమీక్షించిన పెద్ద మెట్రో డీపీఆర్ ను అధికారులు సిద్ధం చేశారు.

విజయవాడ మెట్రో ప్రాజెక్టులో తొలి దశలో రెండు కారిదార్ల పొడవు 38.40 కిలోమీటర్లు. ఒక కారిదారు పండిట్ నెహ్రూ బస్టాండు నుంచి గన్న వరం వరకు(ఏలూరు రోడ్డు వెంట), మరో కారిదార్ పెనమలూరు వరకు నిర్మిస్తారు. గన్నవరం నుంచి పీఎన్నీఎస్ వరకు కారిదార్ 26 కిలోమీటర్లు ఉంటుంది. మరో కారిదార్ పీఎన్నీఎస్ నుంచి పెనమలూరు వరకు బందరు రహదారిపై ఉంటుంది. దీని దూరం 12.5 కి.మీ ఉంది. ఒక్క స్టేషన్ నిర్మాణానికి సుమారు రూ.25 కోట్లు అవుతుందని అంచనా వేశారు. రెండో దశలో పీఎన్నీఎస్ నుంచి అమ రావతికి 27.5 కిలోమీటర్ల దూరం కారిదార్ ఉంటుంది. కృష్ణకాలువ జంక్షన్ మీదుగానే వెళ్తుంది. అమరావతి పరిధిలో దాదాపు 5 కి.మీ ఆకాశంలో, 15 కిలోమీటర్ల వరకు భూగర్భంలో నిర్మాణం చేయాలని నిర్ణయించారు. ఇలా అన్ని అనుమతులతో పనులు చకచక సాగి మెట్రో రైల్ ప్రాజెక్టు తుది దశకు చేరుకుంటే విజయవాడ నగరంలో ట్రాఫిక్ కష్టాలు తగ్గినట్టే.

వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ.. పాల్గొన్న మంత్రులు

మెదక్, డిసెంబర్ 12: తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులనాగులపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ మల్లేశంగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. అయ్యప్ప స్వాములు వందలాదిగా తరలివచ్చి అయ్యప్ప స్వామి భజనలు, సంకీర్తనలు, నామస్మరణతో ఈదులనాగులపల్లి గ్రామం మారుమ్రోగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పర్యాటక అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, బీసీ సంక్షేమ అండ్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

కాంగ్రెస్ సర్కార్ వల్ల అన్నదాతల నుంచి ఆడబిడ్డల దాకా అరిగోస

-కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ

హైదరాబాద్ డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్); చేతి గుర్తుకు ఓటేస్తే చేతగానీ ముఖ్యమంత్రిని తెలంగాణపై రుద్దారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ వల్ల అన్నదాతల నుంచి ఆడబిడ్డల దాకా ప్రతీవర్గం అరిగోస పడుతోందని అన్నారు. ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతి పాలవుతుంటే తెలంగాణ వైపు కన్నెత్తి చూడని మీ తీరును చూసి నాలుగు కోట్ల ప్రజలు నిత్యం రగిలిపోతున్నారని మండి పడ్డారు. సీఎం ఢిల్లీకి పంపించే మూట లపై మీకున్న శ్రద్ధ.. ప్రజలకు మీరిచ్చిన మాటలపై శ్రద్ధ లేదా అని ప్రశ్నించారు. ఈ మేరకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి కేటీఆర్ బహి రంగ లేఖ రాశారు.కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏ పేజి తిప్పి చూసినా.. మోసం మీ నైజం.. అవినీతి మీ ఎజెండా, నియంతృత్వం మీ విధానమని అడుగడుగునా తెల్పి చెప్పారని కేటీఆర్ అన్నారు. మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం చేతిలో తెలంగాణ బతుకు ఛిద్రమవుతుంటే ప్రేక్షక పాత్రే వహిస్తారా అని మండిపడ్డారు. ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే అరెస్టులు అన్నట్లుగా సాగుతున్న మీ పాలన తీరు ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోందని తెలిపారు

గ్రూప్-II పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు:పోలీస్ కమిషనర్

ఖమ్మం, డిసెంబర్ 12: (నేటినిజం ప్రతినిధి) ఖమ్మం కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 15నుండి 16 వరకు జరిగే టీజీపీస్సీ గ్రూప్-ఎఎ పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్-2023(భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 15నుండి 16వరకు 85పరీక్షా కేంద్రాలలో నిర్వహించే గ్రూప్-ఎఎ పరీక్షల సందర్భంగా డిసెంబర్ 15ఉదయం 6:00గంటల నుంచి డిసెంబర్ 16సాయంత్రం 6:00 వరకు అంక్షాలు అమలులో ఉంటాయని, పరీక్ష కేంద్రాలకు 200మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని, ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు,డిజేలతో ఉరేగింపులు, దర్నలు,ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు,స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు,రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

అక్రమ వసూళ్లపై చర్యలు తీసుకోవాలి

- కీలకంగా వ్యవహరిస్తున్న ప్లానర్ల పై సైతం విచారణ జరిపించాలి

- జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

- సారుకు డబ్బులు ఇస్తేనే పర్మిషన్ వస్తుంది

ఖమ్మం, డిసెంబర్ 12: (నేటినిజం ప్రతినిధి) ఖమ్మం రూరల్ మండలంలో భవన నిర్మాణ అనుమతుల కోసం అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్ ఉన్నత స్థాయి అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటనలో స్పందించారు.. ప్రజాపాలన ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తుంటే అధికారులు ఈ విధంగా వ్యవహరించడం సరికాదు అన్నారు. పారదర్శకంగా ఇవ్వాల్సిన అనుమతుల్లో అవినీతి వసూళ్లకు పాల్పడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజలు ఇచ్చే పన్నుల ద్వారా జీతాలను పొందుతూ...మరలా వారి కష్టార్జితాన్ని ఈ విధంగా దోపిడీ చేయడం దారుణమైన అంశంగా పేర్కొన్నారు. అధికారుల అవినీతి వల్లనే ఇబ్బడి ముబ్బడిగా అక్రమ నిర్మాణాలు వెలిశాయని ఆరోపించారు. ఈ నిర్మాణాలు అధికారుల ఆమ్యామ్యాల వల్లనే జరిగినట్టు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. అనుమతుల మేరకు ఎక్కడ నిర్మాణాలు జరగడంలేదని, పట్టించుకోవాల్సిన అధికారులు ఉధాసీనత కనబరచడంలో ఆంతర్యం ఏమిటో అర్థమవుతుందన్నారు. అవినీతి వసూళ్లకు పాల్పడుతున్న అధికారి ప్లానర్ల ద్వారా డబ్బులు తీసుకుంటున్నట్టు ప్రజలు పెద్దఎత్తున ఆరోపణలు చేస్తున్నట్లు తెలిపారు. పర్మిషన్లు తీసుకునే వారిలో ఎవరిని కదిలించిన ప్లానర్ల గురించే వివరిస్తున్నారు. సారుకు డబ్బులు ఇస్తే పర్మిషన్ వస్తుందని బహిరంగంగానే అడుగుతుండడం వారి అవినీతికి అద్దం పడుతుందన్నారు. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డిపిఓను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

మన సంస్కృతి, సాంప్రదాయాలు ఎంతో గొప్పవి.. మాజీ మంత్రి తలసాని

హైదరాబాద్, డిసెంబర్ 12:విదేశీయులు కూడా ఆచరిస్తున్న మన సంస్కృతి, సాంప్రదాయాలు ఎంతో గొప్పవని మాజీమంత్రి, సనత్ నగర్ ఓఒం తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం రవీంద్రభారతి లోని మినీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఓఒం తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిధిగా హాజరై రాఖీ నగర్ సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు డ్యాగ బాలరాజ్ యాదవ్ 700 శ్లోకాలతో కూడిన భగవద్గీత కు అదనంగా మరో 45 శ్లోకాలను చేర్చి మొత్తం 745 శ్లోకాలతో కూడిన కర్మ, భక్తి, జ్ఞాన విభాగాలతో రూపొందించిన శ్రీ మద్భగవద్గీత పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాల ద్వారా మన చరిత్ర ను తెలుసుకోగలుగుతున్నామని చెప్పారు. వేల సంవత్సరాల నాటి అనేక రకాల చరిత్రను పుస్తకాల రూపంలో ప్రజల ముందుకు తీసుకొస్తున్న కవులు, రచయిత లకు అభినందనలు తెలిపారు.

సుమారు ఒక సంవత్సరం పాటు శ్రమించి పుస్తకాలను రూపొందించిన బాలరాజ్ యాదవ్ ను అభినందించారు. నేటి తరం యువతలో అనేకమందికి మన పండుగల విశిష్టతలు, ఆచారాలు తెలవకపోవడం విచారకరం అన్నారు. దేశ, విదేశాలలో మన పండుగలను గొప్పగా జరుపుకోవడం, మన ఆచారాలను అనేక సందర్భాలలో పాటిస్తుండటం మనకు ఎంతో గర్వకారణం అన్నారు. పెండ్లి, ఇతర శుభకార్యాలలో కూడా వాస్తవంగా మన పద్ధతులకు బదులుగా పాశ్చాత్య సంస్కృతిని అవలంభిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దసరా, దీపావళి, సంక్రాంతి వంటి పండుగలను గతంలో ఎంతో గొప్పగా జరుపుకొనే వారని, కానీ నేడు పండుగల సందర్భంలో అలాంటి పరిస్థితులు కనిపించడంలేదని అన్నారు. ప్రతి ఒక్కరు తప్పని సరిగా మన చరిత్ర, సాంప్రదాయాలను తెలియజెప్పే పుస్తకాలను చదవాలని, మన సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు.

అనంతరం బాలరాజ్ యాదవ్ ను ఓఒం తలసాని శ్రీనివాస్ యాదవ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత తెలుగు శాఖా అధ్యక్షులు చెన్నప్ప, ఆచార్య కసిరెడ్డి, విశ్రాంత సంస్కృత పండితులు జగన్నాధ శాస్త్రి, ధర్మదాత, ప్రముఖ రచయిత్రి లావణ్య, గీత ప్రచారకర్త పూర్ణ, ప్రముఖ చిత్రకారుడు కృష్ణస్వామి, రాఖీ నగర్ సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు దూబే, మాజీ అధ్యక్షులు మాణిక్ రావ్ పాటిల్, పార్థ సారథి, సభ్యులు ఖీఅ కుమార్, ఖీూ సాయి, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల హెల్త్ క్యాంపు విజయవంతం

ఖమ్మం, డిసెంబర్ 12: (నేటినిజం ప్రతినిధి) గురువారం ఆర్టీవో ఆఫీస్, భక్త రామదాసు కళాక్షేత్రం, నయాబజార్ కాలేజ్, ఖమ్మం నందు ఆటో కార్మికులకు ఉచితంగా రక్త పరీక్షలు కలవు. వీటిలో అన్ని రకాల రక్త పరీక్షలను మన ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. డిఎంహెచ్వో కళావతి, ఇన్చార్జ్ ఆర్టీవో వరప్రసాద్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ స్వర్ణలత పాల్గొంటారు. కావున ఆర్థిక స్తోమత లేక రక్త పరీక్షలు చేయించుకోలేని ఆటో కార్మికులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా నాయకులు అన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఉపేందర్, పా ల్వం చ కృష్ణ, నరాల నరేష్, పేరబో యిన మోహన్ రావు,రావుల శ్రీనివా స్, బోట్ల సాగర్, సీఐటీయూ, ఐఎన్టీ యూసీ, ఏఐటీ యూసీ, టియుసిఐ, ఇండిపెండె ంట్ సంఘాలు, ఆటో యూ నియన్ జేఏసీ, ఆటో వర్కర్స్ యూని యన్ ఖమ్మం జిల్లా కమిటీ, తదితరులున్నారు.

జగిత్యాల కస్తూర్బా బాలికల పాఠశాలలో ఆరుగురు విద్యార్థినులకు అస్వస్థత

జగిత్యాల డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్)(జగిత్యాల జిల్లా సారంగపూర్‌లోని కస్తూర్బా బాలికల పాఠశాలలో ఆరుగురు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. అనారోగ్యానికి గురైన విద్యార్థినులను జగిత్యాలలోని జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం విద్యార్థినుల పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు తెలుస్తోంది. కస్తూర్బా బాలికల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగిందా? లేదా మరే కారణంతోనైనా విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారా? అన్న విషయం తెలియాల్సి ఉంది. కాగా, రెండు రోజులుగా చలి తీవ్రత పెరగడంతోనే అనారోగ్యానికి గురై ఉండొచ్చని కస్తూర్బా పాఠశాల సిబ్బంది చెబుతున్నారు.

'ఒకే దేశం, ఒకే ఎన్నిక' ముసాయిదా బిల్లుకు మంత్రివర్గం ఆమోదం

న్యూఢిల్లీ డిల్లి డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్)నీ:: ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. 'ఒకే దేశం, ఒకే ఎన్నిక'(ముసాయిదా బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇప్పటికే జమిలీ ఎన్నికలపై రామ్ నాథ్ కోవింద్ కమిటీ సిఫార్సులకు ఆమోదం తెలిపిన కేంద్ర ప్రభుత్వం తాజాగా జమిలి ఎన్నికల బిల్లుకు కూడా ఆమోద ముద్ర వేసింది. జమిలీ ఎన్నికలపై రామ్ నాథ్ కోవింద్ కమిటీ రాష్ట్రపతికి నివేదికను మార్చి 14న అందజేసింది. జమిలి ఎన్నికలకు దేశవ్యాప్తంగా ఒకే ఓటరు జాబితా తయారీకి రామ్ నాథ్ కోవింద్ కమిటీ ప్రతిపాదనలు చేసింది. జమిలి ఎన్నికలకు 32 రాజకీయ పార్టీలు అంగీకారం తెలుపగా, 13 రాజకీయ పార్టీలు వ్యతిరేకించాయి. జమిలి ఎన్నికల బిల్లును ప్రస్తుత పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నారు. 2027లో దేశవ్యాప్తంగా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలతోపాటు, లోక్ సభ ఎన్నికలు కూడా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. జమిలి ఎన్నికలు జరగాలంటే దాదాపు 18 రాజ్యాంగ సవరణలు, ప్రజా ప్రాతినిధ్య చట్టంలో మార్పులు చేయాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని రామ్ నాథ్ కోవింద్ కమిటీ ప్రభుత్వానికి తెలిపింది. ముఖ్యంగా రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 356, 324, 83(2), 172(1), 83లలో సవరణలు చేయాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని రాజకీయ విశ్లేషకులు చెప్పారు.

అభివృద్ధిలో అగ్రగామిగా మెదక్ నియోజకవర్గం

మెదక్, డిసెంబర్ 12: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఆరోగ్య సేవలు జిల్లాలో అటవీ శాఖ పనితీరు జిల్లాలకు ఆదర్శం మెదక్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మెదక్ నియోజకవర్గాన్ని అగ్రగామియా నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. గురువారం మెదక్ జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు విస్తృతంగా పర్యటించారు చిన్నశంకరంపేట మండల కేంద్రంలో నూతనంగా వచ్చిన అంబులెన్స్ లను శాసనసభ్యులు ప్రారంభించారు. మెదక్ పట్టణంలోని అవుసులపల్లి లోని జిల్లా అటవీశాఖ అధికారుల క్వార్టర్స్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఆరోగ్య సేవల అందాలన్నారు. చిన్న శంకరంపేటలో అంబులెన్స్ సేవలు ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి రావడం శుభ పరిణామం అని అన్నారు. మెదక్ అవుసులపల్లి 24 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అటవీశాఖ వన సంరక్షణ నివాసగృహం శాసనసభ్యులు ప్రారంభించారు. అటవీ శాఖ పనితీరు ఆదర్శనీయంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం జోజి డీఎఫ్ఓ, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కనిష్ణస్థాయి రికార్డుకు పడిపోయిన రూపాయి విలువ

ముంబై డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఇండియన్ కరెన్సీ రూపాయి విలువ గురువారం రికార్డు స్థాయి కనిష్ఠానికి పడిపోయింది. మరోవైపు అమెరికా డాలరుకు డిమాండ్ పెరిగింది. డాలరుతో పోల్చినప్పుడు రూపాయి విలువ 84.88 కు చేరింది. యుఎస్ బాండ్స్ ఈల్డ్స్ కూడా గురువారం పుంజుకున్నాయి. భారతీయ రిజర్వు బ్యాంకు ఎప్పటిలానే గురువారం కూడా స్పాట్ మార్కెట్ లో డాలర్లను అమ్మేసింది. న్యూ ఆల్ టైమ్ లోస్ నుంచి రూపాయి విలువను కాపాడడానికి మద్దతు ఇచ్చింది. కాగా ఇండియా రిటైల్ ఇన్ ఫ్లేషన్ డేటా కోసం మదుపరులు ఎదురుచూస్తున్నారు.

సిఎం చంద్రబాబు నాయుడుని కలిసిన అభినందనలు తెలిపిన కర్రి వేణుమాధవ్..

అమరావతి డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్); నూతనంగా ఆంధ్రప్రదేశ్ నుండి తెలుగుదేశం పార్టీ తరపున రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన బీద మస్తాన్ రావు, సానా సతీష్ , గురువర్యులు , ఆర్ కృష్ణయ్య , భారతీయ జనతా పార్టీ తరపున రాజ్యసభ సభ్యులుగా బలపరిచి నందులకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసిన అభినందనలు తెలుపుతున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ వ్యవహారాల ఇంచార్జ్ ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ఎన్డీఏ లీడర్ కర్రి వేణుమాధవ్ మరియు బీసీ సంఘం నాయకులు .

బతుకమ్మలో ఫ్యూడల్ ఇజం ముడిపడి ఉంది

-గిరిజన,మాదిగ,ముస్లిం,క్రిస్టియన్,బౌద్ధులు ఎప్పుడు బతుకమ్మ ఆడలేదు

-పింక్ కలర్ నిజాం పాలన కి సింబల్

-పదేళ్ళు పాలించిన వాళ్ళు కోడి గుడ్డు మీద ఈకలు పీకుతున్నారు

-కటీఆర్ కి ఆలిని మార్చే సంస్కృతి కావచ్చు తెలంగాణది కాదు

-బిఆర్ఎస్ పై నిప్పులు చెరిగిన కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్ డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బతుకమ్మ లో ఫ్యూడల్ ఇజం ముడిపడి ఉందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఎన్నెం శ్రీనివాస్ రెడ్డి, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, చరణ్ కౌశిక్, లింగం యాదవ్, శ్రీనివాస్ లు బిఆర్ఎస్ పార్టీ, ఆపార్టీ నేతలపై తీవ్ర స్థాయి లో ధ్వజమెత్తారు. గాంధీ భవన్..లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ గిరిజన, మాదిగ, ముస్లిం,క్రిస్టియన్,బౌద్ధులు ఎప్పుడు బతుకమ్మ ఆడలేదు, ,పదేళ్ళు పాలించిన వాళ్ళు కోడి గుడ్డు మీద ఈకలు పీకుతున్నారు.ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక.. తెలంగాణ తల్లి,రాష్ట్రీయ గీతం అధికారికంగా ప్రజయించుకున్నాం. పదేళ్ళు పాలించిన వాళ్ళు కోడి గుడ్డు మీద ఈకలు పీకుతున్నారు.మా ఇంట్లో ఎప్పుడూ బతుకమ్మ ఆడలేదు.. గిరిజన,మాదిగ, ముస్లిం, క్రిస్టియన్, బౌద్ధులు ఎప్పుడు బతుకమ్మ ఆడలేదు. కొన్ని ఫ్యూడల్ కులాలు బతుకమ్మ అడాయి.. మేము గౌరవించాం.తెలంగాణ లో ప్రధానంగా బోనాలు చేస్తారు..బతుకమ్మ లో ఫ్యూడల్ ఇజం ముడిపడి ఉంది.ఆ చరిత్ర చెప్పే టైమ్ లో తప్పక చెబుతా..నన్నారు.పింక్ కలర్ నిజాం పాలన కి సింబల్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ అన్నారు. బతుకమ్మ తెలంగాణ సంప్రదాయంలో ఉంది.. కానీ బతుకమ్మ మెజారిటీ ప్రజలు ఆడరు.కేసిఆర్ భార్య శోభమ్మ,కూతురు కవితమ్మ ఎప్పుడు కిరీటాలు పెట్టుకోలేదు.పదేళ్లలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు అధికారికంగా పెట్టలేక పోయారని ప్రశ్నించారు..బిఆర్ఎస్ అని పార్టీ పేరు మార్చుకున్న మీరు తెలంగాణ తల్లి కి ద్రోహం చేసిందన్నరు..కేసిఆర్ ఉనికి రాష్ట్రంలో లేనే లేదు.కేసిఆర్ అసెంబ్లీ కి రాకపోతే పదవి ఎందుకు పీకనికా అని ప్రశ్నించారు.

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి వాటాల్లో ఉత్తరా దళితుల,గిరిజనుల,చాలా బీసీ ఇండ్లలో బతుకమ్మ ఆడలేదు.కేసిఆర్ కుటుంబం మునిగే పడవను ఆపడానికి ఏదైనా చేస్తారు.సోషల్ మీడియా మీద ఆధారపడితే మీ పతనం ఖాయం.కేటీఆర్ కి ఆలిని మార్చే సంస్కృతి కావచ్చు తెలంగాణది కాదు.

తెలుగు సోషల్ మీడియాను మరింత బలోపేతం చేయాలి

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సాయిబాబా చర్చలు

అమరావతి డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బాటలు నడుస్తుంది అని, నిరుద్యోగులకు వేలకు పైన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుతో తెలుగు రాష్ట్రాల యువ నాయకుడు కాలవ్రెడ్డి సాయిబాబా ఆంధ్రప్రదేశ్ సచివాలయం నందు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నో మంచి కార్యక్రమాలతో ముందుకు వెళ్తుంది అని కానీ ప్రజలకు అందడం లేదు అని ముఖ్యమంత్రికి తెలిపారు. కనుక అన్నీ మంచి కార్యక్రమాలు ప్రజల దృష్టికి తెలుసుకొని వెళ్లడానికి యువతను ప్రోత్సహించి సోషల్ మీడియా ను బలోపేతం చేయాలని కోరారు. కష్టాలలో ఉన్న పేదవారిని దగ్గరకు తీసుకొనే స్వభావం ముఖ్యమంత్రి గారిది అని తెలిపారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ బాబు విద్యార్థులకు చైతన్య పరుస్తూ అప్పుడు విద్యార్థులకు అందుబాటులో ఉంటున్నారని అన్నారు .

భారతదేశం ఇయు సమతుల్య, ప్రతిష్టాత్మకమైన, సమగ్రమైన పరస్పర ప్రయోజనకరమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం లక్ష్యంగా పెట్టుకున్నాయి: పీయూష్ గోయల్

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:ఆస్ట్రియా, బెల్జియం, బల్గేరియా, చెక్ రిపబ్లిక్, ఎస్టోనియా, ఇటలీ, ఐర్లాండ్, లాట్వియా, లిథువేనియా, మాల్టా, పోలాండ్, పోర్చుగల్, రొమేనియా, స్లోవాక్ రిపబ్లిక్, స్పా ఐరోపా కమిషన్ ప్రతినిధి బృందం రాయబారులతో కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రి శ్రీ పీయూష్ గోయల్ సంభాషించారు. మరియు స్వీడన్. ఈ సమావేశానికి రాష్ట్ర వాణిజ్యం మరియు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ జితిన్ ప్రసాద, వాణిజ్య కార్యదర్శి, డిపిఐఐటి కార్యదర్శి మరియు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

భారతదేశం మరియు ఇయు మధ్య పెరుగుతున్న సామీప్యత మరియు పెరుగుతున్న వాణిజ్యం గురించి శ్రీ గోయల్ మాట్లాడుతూ, ఇరుపక్షాలు సమతుల్య, ప్రతిష్టాత్మక, సమగ్ర మరియు పరస్పర ప్రయోజనకరమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాయని చెప్పారు. ఈం చర్చలు, 9 రౌండ్ల తీవ్రమైన నిశ్చితార్థం తర్వాత, ఒకదానికొకటి సున్నితత్వాన్ని అర్థం చేసుకుంటూ వాణిజ్యపరంగా అర్థవంతమైన ఒప్పందానికి రావడానికి రాజకీయ దిశలు అవసరం. ఏదైనా సుస్థిరత చర్చలు కామన్ కానీ డిఫరెన్సియేటెడ్ రెస్పాన్సిబిలిటీ సూత్రాన్ని తప్పనిసరిగా అభినందిస్తున్నాయని మరియు అటువంటి చర్యల అమలులో అభివృద్ధి యొక్క విభిన్న మార్గాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి ఇంకా నొక్కి చెప్పారు. భారత ఆర్థిక వ్యవస్థ ఏటా 7-8% వృద్ధితో రానున్న కొద్ది సంవత్సరాల్లో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని ఆయన అన్నారు. ఆ తర్వాత, వేగవంతమైన మరియు ఘాతాంక వృద్ధి 2047 నాటికి భారతదేశపు ఉఆఖ ఐ35 ట్రిలియన్ల మైలురాయిని చేరుకోవడానికి సహాయపడుతుంది. పెద్ద మరియు ఉపయోగించని ఆర్థిక సామర్థ్యాన్ని గుర్తించి, రెండు ఆర్థిక వ్యవస్థలను ఏకీకృతం చేయడం మరియు వారి సరఫరా గొలుసులలో స్థితిస్థాపకతను పెంపొందించడం ద్వారా రెండు పక్షాలు అద్భుతంగా లాభపడతాయని యూరోపియన్ వైపు నొక్కి చెప్పింది. . భారత్-ఈయూ ట్రేడ్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్‌లో పురోగతిపై చర్చించే అవకాశం కూడా ఈ ఇంటరాక్షన్ ద్వారా లభించింది. యునైటెడ్ స్టేట్స్ కాకుండా, ఇఉ అటువంటి యంత్రాంగాన్ని కలిగి ఉన్న ఏకైక దేశం భారతదేశం.

గర్భస్థ లింగనిర్ధారణ వ్యతిరేకచట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలి:జిల్లాకలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- అధికారులు ఆకస్మికతనిఖీలు చేపట్టాలి

- ఆడపిల్లల రక్షణపై అవగాహనకల్పించాలి

ఖమ్మం, డిసెంబర్ 12: (నేటినిజం ప్రతినిధి) జిల్లాలో గర్భస్థ లింగనిర్ధారణ వ్యతిరేక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి, గర్భస్థ లింగనిర్ధారణ వ్యతిరేక చట్టం అమలుపై జిల్లా మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...అబార్షన్లు ఎక్కడ జరుగుచున్నాయో చూసి, ఫిర్యాదులు నమోదు చేసుకొని అన్ని శాఖల సహకారంతో చర్యలు తీసుకోవాలని అన్నారు. నెలకొకసారి తనిఖీలకు తగిన ప్రణాళిక తయారు చేసి కార్యాచరణ చేయాలని తెలిపారు.

కేసులు ఎక్కువగా ఎక్కడ నమోదు అవుతున్నాయో దృష్టి పెట్టి అక్కడ ఆడపిల్లల రక్షణ (సేవ్ ది గర్ల్ చైల్డ్) పై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఆడపిల్ల పట్ల వివక్షత పై చర్చ జరిపి చైతన్యం తేవాలన్నారు. టీచర్స్, పేరెంట్ సమావేశాల్లో ఆడపిల్లల రక్షణపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, ఉన్నత స్థానాల్లో ఉన్న మహిళలను ఉదాహరణగా చూపాలన్నారు. రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, బస్ స్టేషన్, మునిసిపల్ కార్పొరేషన్ తదితర జనసమ్మర్ద ప్రదేశాలలో హోర్డింగ్స్ పెట్టాలని, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, కార్యాలయాల్లో నందు పోస్టర్స్, కరపత్రాలు ప్రదర్శించి అవగాహన కల్పించాలని అన్నారు. వాట్సాప్ గ్రూప్ ద్వారా అధికారులు ప్రజలకు భేటీ బచావో, భేటీ పడావో పై అవగాహన పెంచి, ఆడపిల్ల పుట్టిన తల్లికి మహిళ శిశు సంక్షేమ శాఖ ద్వారా గిఫ్ట్, స్వీట్ బాక్స్ లు పంచి వారిని ప్రోత్సహించాలని తెలిపారు. గ్రామాలలో గల ఆశలు గర్భిణీ స్త్రీలను గుర్తించే క్రమంలో ఎవరైనా అబార్షన్ చేయించుకొంటే వారి పూర్తి వివరాలను తెలుసుకొని, అవగాహన కల్పించాలని అన్నారు.

సమావేశంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ ...చట్టాన్ని అతిక్రమించి లింగనిర్ధారణ పరీక్షలు జరిపి, అబార్షన్ జరిపితే చట్ట ప్రకారం వారిపై చర్యలు తీవ్రంగా ఉంటాయని అన్నారు. మన జిల్లాలో కాకుండా పక్క జిల్లాల నుండి ఆర్ఎంపిలు ఇక్కడ అబార్షన్ చేయిస్తున్నారని వారికి డాక్టర్లు సహకరించి, తగిన కమిషనలు ఇస్తూ ఇలాంటి చర్యలకు పాల్పడు తున్నారని వాటిని అరికట్టి, తగిన అవగాహన కల్పించి ఆడపిల్లను రక్షించాలని అన్నారు. మండలంలో, గ్రామాల్లో, అన్ని శాఖల సమావేశాలలో సేవ్ ద గర్ల్ చైల్డ్ గురించి మాట్లాడాలని అన్నారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి, సెక్రటరీ లీగల్ సెల్ కె వి. చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ...లీగల్ సర్వీస్ సెల్ ద్వారా గ్రామ స్థాయిలో అవగాహన కల్పించేందుకు కృషి చేయనున్నట్లు, ఆడపిల్ల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా.కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా.రాజశేఖర్ గౌడ్, ప్రోగ్రాం అధికారులు డా.చందు నాయక్, డా.వెంకటరమణ, జిల్లా సంక్షేమ అధికారి కె.రాంగోపాల్ రెడ్డి, డిసిపివో విష్ణువందన, ఐఎంఏ ప్రెసిడెంట్ డా.నారాయణ రావు, ఫోగ్ససి డా.రహేనా బేగం, డెమో సాంబశివరెడ్డి, జాగృతి ఎన్జిఓ క

ట్రాఫిక్ చలాన్ కట్టకపోతే విద్యుత్, నీళ్ల సరఫరా కట్

అమరావతి, డిసెంబర్ 12:ట్రాఫిక్ చలాన్ కట్టకపోతే ఇళ్లకు విద్యుత్, నీళ్ల సరఫరా కట్ చేయాలని హైకోర్టు పోలీస్ అధికారులను ఆదేశించింది. హెల్మెట్ ధరించని కారణంగా కేవలం మూడు నెలల వ్యవధిలోనే 600 మందికి పైగా చనిపోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. చట్టాలు నిబంధనలను కఠినంగా అమలు చేస్తే ఎలాంటి పరిస్థితులు రావని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ సీరియస్ అయింది.

ఎపిలో రోడ్డు ప్రమాదాలలో మరణించిన వారి సంఖ్య రోజు రోజుకి పెరుగుతుంటం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ, నిబంధనలను ఉల్లంఘించిన వారికి జరిమానా విధించడం లేదంటూ న్యాయవాది యోగేష్ వేసిన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యంపై విచారణ జరిపిన హైకోర్టు అధికారుల నిర్లక్ష్య పోకడలను ఎత్తి చూపింది.

ఎవరైనా హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనం నడిపితే గనుక కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఆదేశించింది. ఒకవేళ పెండింగ్‌లో ఉన్న చలానాలు కట్టకపోతే వారి ఇళ్లకు విద్యుత్, నీటి సరఫరా నిలిపేయాలని సూచించింది. వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి చేస్తూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ప్రభుత్వం అమలు చేయడం లేదని, ఇక ఏపీ నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాల డ్రైవర్లు తెలంగాణ సరిహద్దుకు వెళ్ళగానే సీట్ బెల్ట్ పెట్టుకుంటున్నారని, కానీ ఏపీలో మాత్రం నిబంధనలను ఎవరూ పాటించడం లేదని పిటిషన్ పేర్కొన్నారు.

అద్దాలకు నల్ల ఫిలిమ్ ఉన్న కార్లు హైదరాబాద్‌లో కనిపించవు. కానీ ఇక్కడ ఎక్కువగా కనిపిస్తున్నాయని ఇందుకు చట్ట నిబంధనలను కఠినంగా అమలు చేయకపోవడమే కారణం అంటూ పిటిషన్ వేసిన న్యాయవాది వాదనలు వినిపించారు. ప్రభుత్వం వైపు తరపు న్యాయవాది చలాన్లు, తనిఖీలు అన్ని చేస్తున్నామని సమాధానం చెప్పినప్పటికీ, జరిగిన ఘటనల్లో హెల్మెట్ లేకుండా చనిపోయిన వారే చాలామంది ఉన్నారని హైకోర్టు దృష్టికి రావడంతో ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుంది.

హైకోర్టు హెల్మెట్ తప్పనిసరి చేయాలని ఉత్తర్వులు జారీ చేసిన జూన్ 26 నుండి సెప్టెంబర్ 4 మధ్య 666 మంది చనిపోవడం చిన్న విషయం ఏమీ కాదంటూ ఏపీ హైకోర్టు సీరియస్ అయింది. హెల్మెట్ లేకుండా ఎవరు కనిపించిన ఉపేక్షించొద్దంటూ ఆదేశాలు ఇచ్చింది. పోలీసులు నిబంధనలను కఠినంగా అమలు చేయాలని లేని పక్షంలో మరణాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతుందని కేవలం మూడు నెలల్లో ఇన్ని మరణాలు ఎలా అంటూ ప్రశ్నించింది. చలానాలు చెల్లించుకుంటే వాహనాలు సీజ్ చేసేందుకు చట్ట నిబంధనలు వెసులుబాటు కల్పిస్తున్నప్పటికీ అలా చేయకుండా ఎవరు ఆపారంటూ ఆర్టీఏ అధికారులను సైతం హైకోర్టు ప్రశ్నించింది.

అధిక జరిమానాలు విధించడం వల్ల సమస్యకు పరిష్కారం దొరక్కపోగా సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకు ప్రస్తుతం విధిస్తున్న జరిమానాలనే కఠినంగా అమలు చేస్తే సరిపోతుందని హైకోర్టు సూచించింది. తదుపరి విచారణలో ట్రాఫిక్ ఐజీని హైకోర్టులో హాజరు కావాలని ఆదేశించింది. ఇప్పటివరకు ఎన్ని అవగాహన కార్యక్రమాలు చేశారు. యాక్సిడెంట్స్ కాకుండా ఎలాంటి చర్యలు తీసుకున్నారో పూర్తి వివరాలు కోర్టు ముందు ఉంచాలని ఆదేశించింది.

కష్టాల కడలిలో కస్తూర్బా పాఠశాలలు ..అసమర్థ ప్రభుత్వ పాలనకు నిదర్శనాలు

-ఎమ్మెల్సీ కవిత

-కష్టాల కడలిలో కస్తూర్బా పాఠశాలలు
-మోళిక వసతుల లేమితో విద్యార్థినుల కష్టాలు
-చలితో దుప్పట్లు లేక వణకుతూ నేలపైనే నిద్ర
-శీతకాలంలో చన్నీటి స్నానాలు
-ఇవన్నీ అసమర్థ ప్రభుత్వ పాలనకు నిదర్శనాలు
-కాంగ్రెస్ సర్కార్ పై కవిత ఫైర్

హైదరాబాద్, డిసెంబర్ 12: కష్టాల కడలిలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలు కొట్టుమిట్టాడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత . జగిత్యాల జిల్లాలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులు దుప్పట్లు లేక చలికి వణికిపోతూ నేలపైనే నిద్రిస్తున్నారని, చన్నీటితో స్నానం చేస్తున్నారన్నారు. ఇది ప్రభుత్వ చేతగానితనానికి, అసమర్థతకు నిదర్శనమని మండిప డ్డారు.

ఈ మేరకు నేడు ఆమె తన ఎక్స్ ఖాతాలో ట్విట్ చేశారు. కేవలం జగిత్యాల జిల్లాలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఇదే రకమైన పరిస్థితులు ఉన్నాయని చెప్పడంలో సందేహం లేదన్నారు. ఆడబిడ్డలు చదువుతున్న పాఠశాల్లో అన్ని వసతులు కల్పించాలని, తగిన విధంగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఒక్కరోజే 39 మందికి క్షమాభిక్ష...

– దాదాపు 1500 మంది ఖైదీలకు శిక్ష తగ్గింపు
–అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కీలక నిర్ణయాలు

న్యూ ఢిల్లీ డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);అమెరికా అధ్యక్షుడిగా పదవీకాలం ముగుస్తోన్న వేళ జో బైడెన్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. క్షమాభిక్షలు, శిక్ష తగ్గింపుల్లో దూకుడు కనబర్చుతున్న ఆయన, గురువారం ఒక్కరోజే దాదాపు 1500 మంది ఖైదీలకు శిక్ష తగ్గించడంతోపాటు, 39 మందికి క్షమాభిక్ష ప్రసాదించారు. అమెరికా ఆధునిక చరిత్రలో ఒకేరోజు ఈ స్థాయిలో క్షమాభిక్షలు కల్పించడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. కరోనా వైరస్ విజృంభణ సమయంలో అనేక మంది ఖైదీలను అమెరికా ప్రభుత్వం విడుదల చేసింది. జైళ్లలో వైరస్ వ్యాప్తి చెందకుండా ఈ చర్యలు చేపట్టింది. అప్పటికే ప్రతి ఐదుగురు ఖైదీల్లో ఒకరికి కొవిడ్ ఉన్నట్టు అంచనా వేసింది. ఇలా జైలు నుంచి విడుదలైన తరువాత కనీసం ఏడాదిపాటు గృహ నిర్బంధంలో ఉన్న వారికి జోబైడెన్ శిక్ష తగ్గించాలని నిర్ణయించారు .ఇందులో భాగంగా గురువారం నాడు అనేక మందికి శిక్ష తగ్గించారు. రాబోయే రోజుల్లో మరింత మందికి శిక్షలు తగ్గించడంతోపాటు, క్షమాభిక్ష పిటిషన్లనూ పరిశీలిస్తానని జోబైడెన్ పేర్కొన్నారు. అమెరికాలో ఒకే రోజు ఈ స్థాయిలో శిక్షలు తగ్గించడం ఇదే తొలిసారి. గతంలో బరాక్ ఒబామా పదవీకాలం ముగిసే సమయంలో ఒకే రోజు 330 మంది ఖైదీలకు శిక్ష తగ్గించగా, ఇప్పటివరకు అదే అత్యధికం. ప్రస్తుత అధ్యక్షుడు బైడెన్ ఇప్పటివరకు 122 మందికి శిక్ష తగ్గించగా,మరో 21 మందికి క్షమాభిక్ష పెట్టారు. వీరిలో డ్రగ్స్ కేసులో శిక్ష అనుభవిస్తున్న వారితో పాటు స్వలింగ సంపర్కం నిబంధనలు ఉల్లంఘించిన వారే ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తోంది. అక్రమ ఆయుధ కొనుగోళ్ల కేసులో దోషిగా తేలిన తన కుమారుడు హంటర్ బైడెన్‌కు, జో బైడెన్ క్షమాభిక్ష ప్రసాదిస్తూ సంచలన నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశమైంది.అనంతరం మరణశిక్ష ఎదుర్కొంటున్న వారితోపాటు అనేక మంది ఖైదీలకు శిక్షతగ్గింపు , లేదా క్షమాభిక్షలపై బైడెన్‌పై ఒత్తిడి పెరుగుతోంది. ఇదే సమయంలో 2020 అధ్యక్ష ఎన్నికల తర్వాత చోటు చేసుకున్న హింసాత్మక సంఘటనలో పాల్గొన్న వారికి శిక్షతగ్గించాలా వద్దా? అన్నవిషయంపై బైడెన్ ఆలోచనలో పడినట్టు తెలుస్తోంది.

కుంభమేళా ప్రపంచంలోనే అతి పెద్ద శాంతియుత సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:కుంభమేళా ప్రపంచంలోనే అతి పెద్ద శాంతియుత సమావేశం, పవిత్ర నదులలో ఆచార స్నానం కోసం లక్షలాది మంది యాత్రికులను ఆకర్షిస్తుంది. ఈ స్నానం ఆధ్యాత్మిక ప్రక్షాళన మరియు పునరుద్ధరణను సూచిస్తుంది. ఇది ప్రతి 12 సంవత్సరాలకు నాలుగు సార్లు జరుగుతుంది, గంగానదిపై హరిద్వార్, షిప్రాపై ఉజ్జయిని, గోదావరిపై నాసిక్ మరియు గంగా, యమునా మరియు సరస్వతి కలిసే ప్రయాగ్‌రాజ్ మధ్య తిరుగుతుంది. హరిద్వార్ మరియు ప్రయాగ్‌రాజ్‌లలో ప్రతి ఆరు సంవత్సరాలకు అర్ధ కుంభమేళా జరుగుతుంది, అయితే మహా కుంభమేళా, అరుదైన మరియు గొప్ప సంఘటన, ప్రతి 144 సంవత్సరాలకు జరుగుతుంది.

కుంభమేళా ఒక ఆధ్యాత్మిక సమావేశం కంటే ఎక్కువ. ఇది సంస్కృతులు, సంప్రదాయాలు మరియు భాషల యొక్క శక్తివంతమైన సమ్మేళనం, అధికారిక ఆహ్వానాలు లేకుండా లక్షలాది మంది కలిసి వచ్చే "మినీ-ఇండియా"ను ప్రదర్శిస్తుంది. ఈ కార్యక్రమం సన్యాసులు, సాధువులు, కల్పవాసులు మరియు విభిన్న నేపథ్యాల నుండి సాధకులను తీసుకువస్తుంది, భక్తి, సన్యాసం మరియు ఐక్యతను కలిగి ఉంటుంది. 2017లో యునెస్కోచే గుర్తించబడిన సాంస్కృతిక వారసత్వంగా గుర్తించబడింది, కుంభమేళా అపారమైన చారిత్రక మరియు సాంస్కృతిక విలువను కలిగి ఉంది. ఆచారాలు, సంస్కృతి మరియు ఖగోళ శాస్త్రాల సమ్మేళనాన్ని అందిస్తూ జనవరి 13 నుండి ఫిబ్రవరి 26 వరకు 2025లో ప్రయాగ్‌రాజ్ ఈ గ్రాండ్ ఈవెంట్‌ను మళ్లీ హోస్ట్ చేస్తుంది.

2025లో జరిగే మహా కుంభమేళా ప్రయాగ్‌రాజ్‌లో ఆధ్యాత్మికత, సంస్కృతి మరియు చరిత్ర యొక్క ప్రత్యేకమైన సమ్మేళనాన్ని వాగ్దానం చేస్తుంది. జనవరి 13 నుండి ఫిబ్రవరి 26 వరకు, యాత్రికులు ఆధ్యాత్మిక ఆచారాల శ్రేణిలో నిమగ్నమై ఉండటమే కాకుండా భౌతిక, సాంస్కృతిక మరియు ఆధ్యాత్మిక సరిహద్దులను కూడా అధిగమించే ఒడిస్సీని కూడా ప్రారంభిస్తారు. నగరం యొక్క శక్తివంతమైన వీధులు, సందడిగా ఉండే మార్కెట్‌లు మరియు స్థానిక వంటకాలు అనుభవానికి గొప్ప సాంస్కృతిక పొరను జోడిస్తాయి. అఖారా శిబిరాలు అదనపు ఆధ్యాత్మిక కోణాన్ని అందిస్తాయి, ఇక్కడ సాధువులు మరియు సన్యాసులు చర్చలు, ధ్యానం మరియు జ్ఞానాన్ని పంచుకోవడం కోసం కలిసి వస్తారు. ఈ అంశాలు కలిసి, మహా కుంభమేళా 2025ని విశ్వాసం, సంస్కృతి మరియు చరిత్ర యొక్క అసాధారణ వేడుకగా చేస్తాయి, హాజరైన వారందరికీ సుసంపన్నమైన ప్రయాణాన్ని అందిస్తాయి.

రాబోయే 2025 మహా కుంభమేళా అధునాతన సౌకర్యాలు మరియు మౌలిక సదుపాయాలతో భక్తుల అనుభవాన్ని మెరుగుపరచడానికి సిద్ధంగా ఉంది, పాల్గొనే వారందరికీ అతుకులు లేని, సురక్షితమైన మరియు మరింత లీనమయ్యే ప్రయాణాన్ని నిర్ధారిస్తుంది. మెరుగైన పారిశుద్ధ్య వ్యవస్థలు, విస్తరించిన రవాణా నెట్‌వర్క్‌లు మరియు అప్‌గ్రేడ్ చేయబడిన భద్రతా చర్యలు సున్నితమైన, సురక్షితమైన మరియు మరింత సుసంపన్నమైన అనుభవాన్ని అందించగలవని భావిస్తున్నారు. వినూత్న పరిష్కారాలను కలుపుతూ, 2025 మహా కుంభమేళా ఈ పరిమాణంలో ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రపంచ ప్రమాణాలను పునర్నిర్వచించటానికి సెట్ చేయబడింది.

ప్రయాగ్‌రాజ్: ఎ జర్నీ త్రూ టైమ్ గొప్ప చరిత్ర కలిగిన ప్రయాగ్‌రాజ్, వత్స రాజ్యం అభివృద్ధి చెందినప్పుడు 600 ః అ నాటిది మరియు కౌశాంబి దాని రాజధానిగా పనిచేసింది. గౌతమ బుద్ధుడు కౌశాంబిని దర్శించాడు. తరువాత, అశోక చక్రవర్తి మౌర్యుల యుగంలో దీనిని తన ఏకశిలా స్తంభాలచే గుర్తించబడిన ప్రాంతీయ కేంద్రంగా మార్చాడు. సుంగాలు, కుషాణులు మరియు గుప్తులు వంటి పాలకులు కూడా ఈ ప్రాంతంలో కళాఖండాలు మరియు శాసనాలను వదిలివేశారు.

7వ శతాబ్దంలో, చైనీస్ యాత్రికుడు హుయెన్ త్సాంగ్ ప్రయాగ్‌రాజ్‌ను "విగ్రహారాధకుల గొప్ప నగరం"గా అభివర్ణించాడు, ఇది దాని బలమైన బ్రాహ్మణ సంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది. ఈ ప్రాంతం గుండా గ్రాండ్ ట్రంక్ రోడ్డును నిర్మించిన షేర్ షా హయాంలో దీని ప్రాముఖ్యత పెరిగింది. 16వ శతాబ్దంలో, అక్బర్ దీనికి 'ఇలాహాబాస్' అని పేరు మార్చాడు, దీనిని ఒక పటిష్ట సామ్రాజ్య కేంద్రంగా మరియు కీలకమైన తీర్థయాత్రగా మార్చాడు, దాని ఆధునిక ఔచిత్యానికి వేదికను ఏర్పాటు చేశాడు.

సింగరేణి ఆర్థికసాయం .. సివిల్స్ మెయిన్స్ కు 20 మంది ఎంపిక

హైదరాబాద్, డిసెంబర్ 12:యూపీఎస్సీ మెయిన్స్ 2024 ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. ఈ ఏడాది తొలిసారిగా రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. సివిల్స్ సాధించే లక్ష్యంతో ప్రిపేరయ్యే పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ఈ ఏడాది తొలిసారిగా అమలు చేసింది.

సింగరేణి సంస్థ అధ్వర్యంలో 135 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. ఈ ఏడాది ఆగస్ట్ 26న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వీరికి చెక్కులు పంపిణీ చేశారు.

రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 20మంది తాజాగా యూపీఎస్సీ మెయిన్స్ ఫలితాల్లోనూ విజేతలుగా నిలిచారు. వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన ఈ. సాయి శివాని, రాహుల్ శంకేషి, పోతరాజు హరి ప్రసాద్, విక్రమ్ బేతి, ఖమ్మం జిల్లాకు చెందిన నల్లమాస సాయికుమార్, బానోతు నాగ రాజా నాయక్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన కదారి శ్రీవాణి, గాదె శ్వేత, రాపర్తి ప్రీతి, మెదక్ జిల్లాకు చెందిన కుమ్మరి శ్రవణ్ కుమార్, రంగారెడ్డి జిల్లాకు చెందిన మొహమ్మద్ అశ్ఫాక్, తొగరు సూర్యతేజ, మహబూబాబాద్ జిల్లాకు చెందిన బెస్త ప్రియాంజలి, సిద్ధిపేటకు చెందిన సరిగె స్వామి, నాగర్‌కర్నూలుకు చెందిన గోకమల్ల అంజనేయులు, ఆదిలాబాద్‌కు చెందిన ఆర్.ప్రమోద్ కుమార్, వికారాబాద్‌కు చెందిన బి. ప్రహ్లాద్, జగిత్యాలకు చెందిన బురుగుపెల్లి నీరజ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన జస్వంత్ కుమార్, అసిఫాబాద్-కుమ్రంభీం జిల్లాకు చెందిన రామ్టెంకి సుధాకర్ మెయిన్స్? క్వాలిఫై అయిన జాబితాలో ఉన్నారు.

మంత్రి కొండా సురేఖపై సినీ నటుడు నాగార్జున పరువు నష్టం కేసు వాయిదా

హైదరాబాద్ డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: మంత్రి కొండా సురేఖపై సినీ నటుడు నాగార్జున వేసిన పరువు నష్టం కేసు విచారణను నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. నేడు విచారణకు వ్యక్తిగతంగా హాజరు కావాలని న్యాయస్థానం సమన్లు జారీ చేసింది. వలు కార్యక్రమాల కారణంగా విచారణకు హాజరు కాలేక పోతున్నట్లు సదరు మంత్రి తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. మరో తేదీ కేటాయించాలని కోరగా తదుపరి విచారణను ఈ నెల 19కి వాయిదా వేసింది.

తిరుమలలో ఘనంగా చక్రతీర్థ ముక్కోటి

తిరుపతి, డిసెంబర్ 12: తిరుమలలో చక్రతీర్థ ముక్కోటి గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాదీ కార్తీక మాసంలో చక్రతీర్థ ముక్కోటి నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని ఆలయ అర్చకులు తెలిపారు. శ్రీవారి ఆలయ అర్చకులు, పరిచారకులు, భక్తులు మంగళవాయిద్యాల నడుమ ఆలయం నుంచి ఊరేగింపుగా చక్రతీర్థానికి చేరుకుని చక్రత్తాళ్వారు, నరసింహస్వామి ఆంజనేయ స్వామివారికి అభిషేకం, పుష్పాలంకారం చేపట్టి హారతి ఇచ్చారు.

స్కంద పురాణం ప్రకారం పద్మనాభ మహర్షి అనే యోగి చక్రతీర్థంలో 12 సంవత్సరాలు తపస్సు చేయగా మహావిష్ణువు ప్రత్యక్షమై కల్పాంతం వరకు తనకు పూజలు చేయాలని చెప్పి అంతర్ధానమయ్యాడు. స్వామి ఆజ్ఞానుసారం చక్రతీర్థంలో తపస్సు చేసిన పద్మనాభ మహర్షిని ఒకనాడు ఓ రాక్షసుడు అతనిని భక్షించడానికి రాగా మహర్షి స్వామివారిని ప్రార్థించాడు. స్వామి ప్రత్యక్షమై తన చక్రాయుధాన్ని పంపించి ఆ రాక్షసుని సంహరించాడు.

అనంతరం ఆ మహర్షి సుదర్శన చక్రాన్ని ఇక్కడే ఉంచి భక్తులకు రక్షణ కల్పించాల్సిందిగా కోరడంతో తన సుదర్శన చక్రాన్ని ఆ ప్రాంతంలోనే ఉంచడంతో ఈ తీర్థం చక్రతీర్థంగా ప్రసిద్ధిగాంచిందని అర్చకులు వెల్లడించారు.

అమరావతికి రుణాన్ని ఆమోదించిన ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్

హైదరాబాద్ డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: అమరావతిని గ్రీన్ అండ్ స్మార్ట్ క్యాపిటల్ సిటీగా అభివృద్ధి చేసేందుకు ఆంధ్రప్రదేశ్‌కు 788.8 మిలియన్ డాలర్ల ఫలితాల ఆధారిత రుణానికి ఆమోదం తెలిపినట్లు మనీలా ప్రధాన కేంద్రంగా ఉన్న ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడిబి) గురువారం ప్రకటించింది. రుణం మొత్తం విలువ శి121.97 బిలియన్లతో జపనీస్ యెన్‌లో అందించబడుతుంది. ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ప్రభుత్వ కాంప్లెక్స్ ,అమరావతిలోని పొరుగు మౌలిక సదుపాయాలతో సహా కీలకమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి ఏడిబి నిధులు ఉపయోగించబడ తాయి. అమరావతి అభివృద్ధి తక్షణావసరమని ఏడిబి భావించింది, ఎందుకంటే ఇది రాష్ట్రానికి కొత్త రాజధాని నగరంగా , ఈ ప్రాంతానికి అభివృద్ధి కేంద్రంగా మాత్రమే కాకుండా మిగిలిన దేశానికి , ఇతర అభివృద్ధి చెందుతున్న సభ్య దేశాలకు ప్రతిరూపమైన నమూనాగా కూడా ఉపయోగపడుతుందని అభిప్రాయపడింది.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను చిత్తుగా ఓడించాలి : హరీష్‌రావు

సిద్దిపేట, డిసెంబర్ 12: చాయ్ తాగినంత సేపట్లో సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డిని రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని మాజీ మంత్రి హరీష్‌రావు ఉద్యోగులకు పిలుపునిచ్చారు. గురువారం సిద్దిపేట కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలో పాల్గొని మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్‌ను అధికారం నుంచి దించడానికి ఒక గంట అదనంగా పని చేయాలని రేవంత్ ఉద్యోగులను నమ్మించి వోసం చేశారని ఆరోపించారు. మొదటి సంతకంతో రైతుల రుణమాఫీ చేస్తానని రైతులను మోసం చేశారని, రైతులకు రూ.15, 000 రైతు భరోసా, రూ. 4000 ఆసరా పెన్షన్ , రూ.2,500 మహిళలకు ఇస్తామని అధికారంలోకి వచ్చి అన్ని వర్గాలను మోసం చేశారని దుయ్యబట్టారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తవుతున్న రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ ఎందుకు అమలు చేయడం లేదు ప్రశ్నించారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగాలు రెగ్యులరైజ్ చేస్తామని ఇచ్చిన హామీ ఎందుకు మర్చిపోయావని నిలదీశారు. ఇచ్చిన హామీలను గుర్తు చేస్తే అరెస్టు చేయడం ప్రజాస్వామ్యమా అంటూ మండిపడ్డారు. వెంటనే అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యే లోగా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగస్తులను పిలిచి మాట్లాడాలని డిమాండ్ చేశారు.

ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు నిన్ను ఎగవేతల రేవంత్ రెడ్డి అనే పిలుస్తా . ఒక కేసు కాదు లక్ష కేసులు పెట్టినా నీ పేరు ఎగవేతల రేవంత్ రెడ్డి అని అంటానని వెల్లడించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గురుకుల పాఠశాలలో విషాహారం తిని 49 మంది విద్యార్థులు చనిపోవడం బాధాకరమని హరీష్‌రావు అన్నారు. విద్యారంగంలోనూ బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని ఆరోపించారు. ప్రజలను ముంచి విజయోత్సవాలు చేసుకోవడం సిగ్గుచేటని ఆయన అన్నారు. ఈనెల 16వ తేదీ నుంచి జరుగనున్న అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యోగుల పక్షాన కాంగ్రెస్ పార్టీని నిలదీస్తామని స్పష్టం చేశారు.

రైతుకు బేడీలు వేయడం దుర్మార్గం

-బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ఆగ్రహం

హైదరాబాద్ డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);;రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల దుర్మార్గంగా ప్రవర్తిస్తుందనడానికి ఉదహరణ ఇవాళ రైతుకు బేడీలు వేయడమే నని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చ్జేసారు.లగచర్ల రైతులను జైళ్లో పెట్టడమే కాకుండా గిరిజన రైతు గుండెనొప్పితో ఆసుపత్రి తీసుకెళ్లమంటే బేడీలు వెళ్లి తీసుకెళ్లిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని వివిమర్శించారు.గురువారం పార్టీ కార్యల్యయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఇది చాలా దుర్మార్గమైన చర్య దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.రైతు రాజ్యం తెస్తామన్న రేవంత్ రెడ్డి.. ఇవాళ్లి ఘటనతో రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదుయాపత్ తెలంగాణ సమాజంగ్రాంతి వ్యక్తం చే స్తోందన్నారు.సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు రేవంత్ రెడ్డి నాటకం ఆడుతున్నారనబి అన్నారు. రైతులకు బేడీలు వేసి తీసుకువెళ్ళడానికి వాళ్లేవైన ఉగ్రవాదులా...ఉగ్రవాదులను, సంఘవిద్రోహ శక్తులను జైలుకు తీసుకుపోయినట్టు మరీ అంత దారుణంగా అన్నదాతలను బేడీలు వేసి తీసుకుపోవడం దుర్మార్గం, ఇది నిరంకుశత్వానికి నిదర్శనం..ఆ రైతుకు గుండెపోటు వచ్చిందని తెలిసిన కూడా బేడీలు వేసి తీసుకుపోవడం ఏంటి?కనీసం ఆసుపత్రి కి కూడా బేడీలు వేసి తీసుకువెళ్ళడం ఏంది?దీన్ని చూసి తెలంగాణ సమాజం ఆగ్రహిస్తుందన్నారు.. రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఖండిస్తుంది..గత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం కుడా ఖమ్మం జిల్లా రైతులకు బేడీలు వేసి జైల్లో పెట్టారు... కాంగ్రెస్ ప్రభుత్వానికి, బీ ఆర్ ఎస్ ప్రభుత్వానికి తేడా లేదు.. దీనిపై మానవ హక్కుల సంఘాలు స్పందించాలన్నారు.

సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలుచేయాలి:ఆరెంపల అంబేద్కర్

– షమీమ్ అక్తర్ కు వినతిపత్రం అందజేత

ఖమ్మం, డిసెంబర్ 12: (నేటినిజం ప్రతినిధి) ఖమ్మం కలెక్టరేట్ లో ఎస్సీ వర్గీకరణ అమలు చెయ్యడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ కు మాదిగ, మాదిగ ఉపకులాలు ఎస్సీ వర్గీకరణ లేకపోవటం వలన తీవ్రంగా నష్టపోతున్న విషయాన్ని ప్రస్తుత డిఎస్సీ నోటిఫికేషన్ 2024ద్వారా ఖమ్మం జిల్లాలో మాదిగ,మాదిగ ఉపకులాలు ఏ విదంగా నష్టపోయాయో పూర్తి ఆధారాలతో సహా చూపించి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఎస్సీలను వర్గీకరించటం వలన మాదిగలు, మాదిగ ఉపకులా లకు విద్యా, ఉద్యోగ, సంక్షేమ, రాజకీయ రంగాలలో ప్రయోజనం కలుగుతుందని సామాజిక ఉద్యమ నాయకుడు ఆరెంపల అంబేద్కర్ వివరించారు. కనుక తక్షణమే జనాభా దామాషా ప్రకారం ఎస్సీలను ఏ,బి,సి,డీ లుగా వర్గీకరించి తద్వారా మాదిగ, మాదిగ ఉపకులాకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాంబవ వారసులం గ్రూపు సభ్యులు పేరెల్లి శ్రీను, మరికంటి కన్నారావు, కేదాస్ కృష్ణ, పెనుగూరి కోటేశ్వరరావు, పల్లెపోగు కృష్ణ, కోటపర్తి తిరుపతిరావు, మార్కపుడి నాగభూషణం, కోట జగదీష్, ఇనపనూరి పుల్లయ్య, తోళ్ల శ్రీను, బాలమర్తి కోటేష్, లంజపల్లి వెంకటేశ్వర్లు, ఎడెల్లి భిక్షం, పాల్గొన్నారు.

ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా గుకేశ్..

హైదరాబాద్, డిసెంబర్ 12:యువ కెరటం దొమ్మరాజు గుకేష్ సంచలనం సృష్టించాడు. ప్రపంచ చెస్ ఛాంపియన్ ఫైనల్స్ లో విజయం సాధించాడు. నేడు గురువారం జరిగిన తుధి పోరు (14వ రౌండ్)లోడిఫెండింగ్ చాంపియన్ డింగ్ లిరెన్ (చైనా)పై విజయం సాధించి.. ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా అవతరించాడు.

దీంతో విశ్వనాథన్ ఆనంద్ తర్వాత చిన్న వయసులోనే ప్రపంచ చెస్ ఛాంపియన్ టైటిల్‌ను అందుకున్న రెండో ఆటగాడిగా 18 ఏళ్ల గుకేశ్ చరిత్ర సృష్టించాడు.

రేకుల షెడ్డు నిర్మాణానికి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి లక్ష విరాళం

కరీంనగర్, డిసెంబర్ 12: (నేటినిజం ప్రతినిధి) హుజురాబాద్ గ్రంథాలయంలో అదనపు గది రేకులషెడ్డు నిర్మాణానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి 1లక్ష విరాళం అందజేసి నిర్మాణం పూర్తి కావడం తో నేడు ప్రారంభించారు.. గురువారం హుజురాబాద్ పట్టణ కేంద్రం లోని గ్రంథాలయాన్ని సందర్శించి.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ అందజేశారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ మార్నింగ్ వాక్ ప్రచారానికి వచ్చినప్పుడు గ్రంథాలయ నిర్మాణానికి రేకుల షెడ్డు విషయం తన దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి లక్ష రూపాయలతో నిర్మాణం చేపట్టామని వెల్లడించారు.. గ్రంథాల యాల బలోపేతానికి వంతు కృషి చేస్తానని వెల్లడించారు... గతంలో గెలిసిన ఎమ్మెల్సీలు పట్టభద్రుల సమస్యలను పట్టించుకోలేదని.. ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్ర సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళల కృషి చేస్తానని.. ధ్యేయంగా పనిచేస్తున్నట్లు వెల్లడించారు.. ఎమ్మెల్సీ పరిధిలోని ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలోని గ్రంథాలయాల్లో మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తన దృష్టికి రావడంతో.. చాలా చోట్ల తన సొంత నిధులతో మౌలిక సదుపాయాలు కల్పించినట్టు వెల్లడించారు... నిజామాబాద్ గ్రంథాలయంలో తన సొంత నిధులతో మధ్యాహ్న భోజనం, గ్రంథాలయంలో చేర్ పాడ్స్, షింటేక్ వాటర్ ట్యాంకు ను అందజేసినట్లు వెల్లడించారు... నిరుద్యోగ నిర్మూలకు తన కృషి చేస్తానని.. ప్రజా సేవ చేసేందుకే తను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు... వెల్లడించారు...పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ పట్టభద్రులకు విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ ను ఆయన అందజేశారు... రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు... ఈ కార్యక్రమంలో కనక లక్ష్మి తిప్పారపు సంపత్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , గవ్వ వంశీధర్ రెడ్డి, పంజాల శ్రీనివాస్ పలువురు నాయకులు పాల్గొన్నారు

టీయూడబ్ల్యూజే బాధ్యులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ అభినందనలు



కరీంనగర్, డిసెంబర్ 12: (నేటినిజం ప్రతినిధి) తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ నూతన కమిటీ బాధ్యులందరికీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

టియుడ బ్ల్యూజే (ఐజేయు) నూతన అధ్యక్షునిగా ఎన్నికైన గాండ్ల శ్రీనివాస్, కార్యదర్శిగా ఎన్నికైన కొయ్యడ చంద్రశేఖర్, కోశాధికారిగా ఎన్నికైన గాజుల వెంకటేష్, ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన గాండ్ల సంపత్ లకు, నూతన కమిటీ కార్యవర్గ సభ్యులందరికీ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ గురువారం రోజున విడుదల చేసిన పత్రికా ప్రకటన ద్వారా శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

బండి సంజయ్ కి తీగల గుట్టపల్లి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు.

కరీంనగర్ నగరపాలక సంస్థ ఒకటో డివిజన్ తీగలగుట్టపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో బోర్ వెల్ వేయించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు , స్థానిక కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ధన్యవాదాలు తెలియజేశారు. తీగల గుట్టపల్లి లోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఎన్నో సంవత్సరాల నుండి బోర్ వాటర్ లేక పాఠశాల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతు ండడంతో స్థానిక కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఇటీవల కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంపై వెంటనే స్పందించినా మంత్రి బండి సంజయ్ అధికారులతో మాట్లాడి బోర్ మంజూరు చేయించారు.

బస్సు ప్రమాదం మృతురాలి చేతి గాజులు చోరీ

ముంబై, డిసెంబర్ 4: మహారాష్ట్ర రాజధాని ముంబైలోని కుర్లాలో సోమవారం బస్సు ప్రమాదం జరిగింది. పలు వాహనాలు, పాదాచారులపైకి బెస్ట్ బస్సు దూసుకెళ్లింది. ఏడుగురు మరణించగా 40 మందికిపైగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో 55 ఏళ్ల కన్నిస్ అన్సారీ చనిపోయింది. అయితే కారు కింద చిక్కుకున్న మృతురాలి చేతికి ఉన్న బంగారు గాజులను ఒక వ్యక్తి చోరీ చేశాడు. ప్రమాద స్థలంలో గందరగోళం నెలకొనడంతో ఈ దొంగతనానికి పాల్పడ్డాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కాగా, ప్రమాదానికి ముందు బస్సు డ్రైవర్ ర్యాష్ డ్రైవింగ్ చేశాడు. దీంతో బస్సులోని ప్రయాణికులు భయాందోళన చెందారు. హ్యాండిల్స్ పట్టుకుని బ్యాలెన్స్ కంట్రోల్ చేసేందుకు ఇబ్బందులు పడ్డారు. వాహనాలు, పాదాచారులను ఢీకొట్టిన తర్వాత ఆ బస్సు ఆగింది. దీంతో ఏం జరిగిందో తెలియక ప్రయాణికులు గందరగోళానికి గురయ్యారు. కొందరు వ్యక్తులు ఎమర్జెన్సీ ఎగ్జిట్ నుంచి దూకారు. బస్సులోని ప్రయాణికులంతా దిగిపోయారు.

మరోవైపు బస్ డ్రైవర్ సంజయ్ మోరే కూడా రెండు బ్యాగులతో బస్సు నుంచి కిందకు దిగాడు. గుమిగూడిన స్థానికులు అతడ్ని చుట్టుముట్టి కొట్టారు. అయితే లాయర్ అయిన వ్యక్తి ఆ బస్సు డ్రైవర్‌ను కాపాడాడు. మరోవైపు డ్రైవర్ ర్యాష్ డ్రైవింగ్‌కు సంబంధించిన వీడియో క్లిప్ కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

తిమ్మాపూర్ లో షార్ట్ ఫిలిం షూటింగ్ ను ప్రారంభించిన సొల్లు అజయ్ వర్మ...

కరీంనగర్, డిసెంబర్ 12: (నేటినిజం ప్రతినిధి) తిమ్మాపూర్ గ్రామంలో లో కట్ట కింది పొలం కౌలుకిస్తే అనే షార్ట్ ఫిలిం షూటింగ్ ను బిజెపి రాష్ట్ర నాయకులు తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు సొల్లు అజయ్ వర్మ ప్రారంభించారు. దూలం థియేటర్ యూట్యూబ్ ఛానల్ లో దూలం తిరుపతి గౌడ్ నిర్మాణ సారధ్యంలో డైరెక్టర్ రాము రామ్మోహన్ ఈ షార్ట్ ఫిలింను తెరకెక్కిస్తున్నారు. ఇట్టి లఘు చిత్రం షూటింగ్లో యాక్టర్స్ దూలం తిరుపతి గౌడ్, క్రిటిక శ్రీ కోడి శ్రీనివాస్, పురుషోత్తం, జగదీష్ హరీష్ ,కెమెరామెన్ సంతోష్ యాదవ్ తదిరులు పాల్గొన్నారు.

చందరంగంలో అల్ఫోర్స్ టైనీ టాట్స్ విద్యార్థికి రజత పతకం

కరీంనగర్, డిసెంబర్ 12: (నేటినిజం ప్రతినిధి) ప్రపంచంలో చదరంగ క్రీడకు ప్రత్యేకత ఉన్నదని విశ్వఖ్యాతిని పొందవచ్చని, గ్రహణశక్తి, సామాజిక పరస్పర చర్యను మెరుగు పరుస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా? వి.నరేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని నర్మదాపురంలో జరిగిన 68వ ఎస్జిఎఫ్ జాతీయ స్థాయి పాఠశాల అండర్ 17 చదరంగ పోటీల్లో రజత పతకం సాధించిన వావిలాలపల్లి అల్ఫోర్స్ టైనీ టాట్స్ పాఠశాలకు చెందిన 10వ తరగతి చదువుతున్న విద్యార్థి సుప్రీత్ ని అల్ఫోర్స్ చైర్మన్ డా॥ వి.నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అలాగే క్రీడల్లో రానిస్తున్నా విద్యార్థి యొక్క తల్లితండ్రులను కూడా అభినందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలపట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిల్లో పాల్గొనడానికి అవకాశాలు కల్పిస్తూ చేయూతస్తున్నామని చెప్పారు.

ఈ నెల 14న షూటింగ్ బాల్ టోర్నమెంట్, సెలక్షన్ ట్రయల్

కరీంనగర్, డిసెంబర్ 12: (నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ స్థానిక సప్తగిరి ప్రభుత్వ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 14వ తేదీ శనివారం రోజున నిర్వహించడం 43వ సీనియర్స్ మెన్ అండ్ వుమెన్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా షూటింగ్ బాల్ టోర్నమెంట్ సెలెక్షన్ ట్రయల్ జరుగుతుందని కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు

నయ్యాద్ ఆరిఫ్ పాషా, మొహమ్మద్ ముఫజిల్ అహ్మద్ తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు మీయొక్క టీం ఎంట్రీను ఫర్ హెడ్ వంద రూపాయలతో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఈనెల 22వ తేదీ నుండి 25వ తేదీ వరకు నల్గొండ జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారని

పేర్కొన్నారు. వివరాల కొరకు సీనియర్ క్రీడాకారుడు సుధగోని శ్రీకాంత్ గౌడ్ 81438 66712 సంప్రదించాలని పేర్కొన్నారు.

పెండింగ్ కేసులపై స్పెషల్ ఫోకస్

-మహిళలు, పిల్లలపై నేరాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా ఉండాలని ఆదేశం

-శంషాబాద్ జోనల్ సమీక్షలో అధికారులను ఆదేశించిన సీపీ మహంతి

హైదరాబాద్, డిసెంబర్ 12: సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మహంతి ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ క్రమంలోనే జోన్‌ల వారీగా కేసుల దర్యాప్తుకు సంబంధించిన స్థితిగతులు, జరుగుతున్న నేరాలు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులు, వాటికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం శంషాబాద్ జోన్ డీసీపీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కేసుల దర్యాప్తునకు సంబంధించిన పురోగతి తదితర అంశాలపై సీపీ సమీక్షించారు. ముఖ్యంగా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించిన కారణాలపై సీపీ ఆరా తీశారు.

174 కేసులపై దృష్టి పెట్టాలని, ముఖ్యంగా మహిళలు, బాలికలు, పిల్లలపై జరిగే వేధింపులు, కిడ్నాప్‌లు, అదృశ్యం తదితర కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వేగవంతంగా దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు. సైబర్‌క్రైమ్స్, రౌడీయిజం, గూండాయిజం, ఆస్తి తగాదాలు వంటి నేరాలు, ఫోర్జరీ, రాబరీ, డ్రగ్స్‌కు సంబంధించిన ఎన్‌డీపీఎస్ కేసుల నమోదు, దర్యాప్తులో ఉన్న పురోగతి తదితర అంశాలపై సీపీ చర్చించారు. హత్యలు, స్నాచింగ్‌లు, మోసాలకు పాల్పడే ముఠాలపై తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. పదేపదే నేరాలకు పాల్పడే వారిపై వీడీ చట్టం ప్రయోగించాలని, నిందితుల అరెస్టు చేయడంలో కాలయాపన జరగకుండా చూడాలని సూచించారు.

అనంతరం స్పెషల్ ఆపరేషన్ టీమ్(ఎస్ఓటీ), క్రైమ్ కంట్రోల్ స్టేషన్(సీసీఎస్) పనితీరుపై సమీక్షించారు. నాన్‌బెయిలబుల్ వారెంట్లను వెంటనే పరిష్కరించి, హాబిట్యువల్ నేరస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీసు అధికారులు, జ్యుడిషియల్ అధికారుల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని, పోక్సో చట్టం అమలు పర్యవేక్షణతోపాటు అన్ని రకాల కేసుల్లో కన్విక్షన్ రేటు పెరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో శంషాబాద్ జోన్ డీసీపీ బి.రాజేశ్, క్రైమ్ డీసీపీ కె.నర్సింహ, సైబర్‌క్రైమ్ డీసీపీ శ్రీబాల, ఉమెన్ అండ్ చైల్డ్ సెక్యూరిటీ వింగ్ డీసీపీ సృజన, శంషాబాద్ ఎస్ఓటీ డీసీపీ శ్రీనివాస్, అదనపు డీసీపీ కె.రామ్‌కుమార్, ఎస్‌బీ అదనపు డీసీపీ రవికుమార్, సీసీఎస్ ఏసీపీ శశాంక్‌రెడ్డి, శంషాబాద్ ఏసీపీ కె.శ్రీనివాసరావు, షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి, శంషాబాద్ జోన్ ఎస్‌హెచ్‌ఓలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

చెక్క ఉత్పత్తుల శ్రేణిలో, డ్యూరోప్లీ చెదపురుగు, బోరర్ ముట్టడికి వ్యతిరేకంగా జీవితకాల హామీ

హైదరాబాద్, డిసెంబర్ 12: డ్యూరోప్లై, భారతదేశంలోని ప్రముఖ అత్యధిక అనుభవం కలిగిన ప్లైవుడ్ తయారీదారు, ప్లైవుడ్, వెనీర్లు, డోర్లు మరియు బ్లాక్‌బోర్డ్‌లతో సహా దాని కలప ఉత్పత్తుల శ్రేణిలో చెదపురుగు బోర్ ముట్టడికి వ్యతిరేకంగా జీవితకాల గ్యారెంటీని అందిస్తుంది. 2016లో ప్రవేశపెట్టబడిన ఈ పరిశ్రమ-మొదటి చొరవ, కస్టమర్-ప్రధానంగా ఉత్పత్తి ఆవిష్కరణ తరతరాలుగా కొనసాగే ఉత్పాదక ఉత్పత్తుల పట్ల డ్యూరోప్లై యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఈ హామీ మన్నిక మరియు విశ్వసనీయత యొక్క అత్యున్నత ప్రమాణాలకు అనుగుణంగా దీర్ఘకాల, అత్యుత్తమ-నాణ్యత ఉత్పత్తులను అందించడంలో డ్యూరోప్లీ యొక్క అంకిత భావాన్ని ప్రతిబింబిస్తుంది. దేశవ్యాప్తంగా గృహయజమానులు, ఆర్కిటెక్ట్‌లు ఇంటీరియర్ డిజైనర్‌ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను పరిష్కరించడం ద్వారా, డ్యూరోప్లై దాని సమర్పణలు సంబంధితంగా మరియు విశ్వసనీయంగా ఉండేలా తన నిబద్ధతను కొనసాగిస్తుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మిస్టర్ అఖిలేష్ చిట్లాంగియా, ఎండి సిఇఒ, డ్యూరోప్లై ఇలా అన్నారు, "డ్యూరోప్లైలో, నాణ్యత పట్ల రాజీ పడకుండా మేము ఎల్లప్పుడూ కస్టమర్ ప్రాధాన్యంగా ఉత్పత్తుల ఆవిష్కరణను విశ్వసిస్తాము. పరిశ్రమలో చెదపురుగులు మరియు బోర్ల రహిత ప్లైవుడ్ ఉత్పత్తులపై జీవితకాల హామీని అందించిన మొదటి సంస్థ కావడం ద్వారా, మేము పరిశ్రమలో మన్నిక కోసం కొత్త మైలురాయిని సెట్ చేయడమే కాకుండా మా కస్టమర్‌లకు మా హామీని మరింత బలోపేతం చేసాము. ఈ చొరవ మా అచంచలమైన నిబద్ధతను ప్రదర్శిస్తుంది, మా కస్టమర్‌లు అత్యుత్తమ పనితీరును, శాశ్వత విలువను శాశ్వతమైన సంతృప్తిని ఆనందిస్తారని నిర్ధారిస్తుంది. ఆరు దశాబ్దాల అంతర్దృష్టి అనుభవంతో, పరిశ్రమ బెంచ్‌మార్క్‌లుగా మారే ఉత్పత్తులు ఫీచర్లను పరిచయం చేయడంలో డ్యూరోప్లీ ఎల్లప్పుడూ ముందుంది." డ్యూరోప్లై కోర్ ట్రీట్‌మెంట్ టెక్నాలజీతో కూడిన గ్లూ లైన్ ట్రీట్‌మెంట్‌తో సహా అధునాతన తయారీ పద్ధతుల ద్వారా చెదపురుగులు బోర్ల నుండి రక్షణను నిర్ధారిస్తుంది. ప్రత్యేకంగా రూపొందించిన రసాయనాలతో కూడిన కోర్ ట్రీట్‌మెంట్ ఉపరితలాలపై మరియు ప్లైవుడ్ ఉత్పత్తి యొక్క ప్రతి పొర లోపల కూడా వర్తించబడుతుంది, ఇది చెక్క-బోర్ పురుగులు చొచ్చుకుపోకుండా నిరోధించే రక్షిత అవరోధాన్ని సృష్టిస్తుంది. వివిధ పొరలలో కీటక ముట్టడికి నిరోధకంగా ఉండే అధిక-పనితీరు గల అధెసివ్‌ల అప్లికేషన్‌ను కలిగి ఉండే గ్లూ లైన్ ట్రీట్‌మెంట్ ద్వారా ఈ ప్రధాన రక్షణ మరింత బలోపేతం చేయబడింది. అంతేకాకుండా, డ్యూరోప్లై ఉత్పత్తులు 5 హీట్ ట్రీట్‌మెంట్ ప్రక్రియ ద్వారా తయారుచేయబడతాయి, ఇది కీటకాలను తిప్పికొట్టే రసాయనాలు చెక్క ఉత్పత్తులలో లోతుగా పాతుకుపోయినట్లు నిర్ధారిస్తుంది.

జల్ జీవన్ మిషన్ మహిళా సాధికారతను, ప్రత్యేకించి మన గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సాధికారతను పెంపొందిస్తోంది: ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 12:మహిళా సాధికారతను, ప్రత్యేకించి మన గ్రామీణ ప్రాంతాల్లో మహిళల సాధికారతను జల్ జీవన్ మిషన్ పెంపొందింపచేస్తోందని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు స్పష్టంచేశారు. స్వచ్ఛమైన నీరు మహిళలకు వారి ఇంటి ముంగిటే లభిస్తుండడంతో, వారు ఇక నైపుణ్యాభివృద్ధి పైన, స్వయం సమృద్ధి పైన దృష్టిని కేంద్రీకరించగలుగుతారని ఆయన అన్నారు.

వైసీపీకి మరో షాక్..

-అవంతి రాజీనామా చేసిన గంటల్లోనే మరో మాజీ ఎమ్మెల్యే రాజీనామా...

అమరావతి డిసెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : ఏపీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి షాకేల మీద షాక్‌లు తగులుతున్నాయి. మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ పార్టీకి రాజీనామా చేసిన గంటల వ్యవధిలోనే మరో మాజీ ఎమ్మెల్యే కూడా వైసీపీకి ఝలక్ ఇచ్చారు. భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఇక పార్టీలో ఉండడం లేదని స్పష్టం చేశారు. వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రాజీనామా పత్రాన్ని పార్టీ అధిష్టానానికి పంపుతున్నట్లు వెల్లడించారు. కాగా ఆయన టీడీపీలో చేరేందుకు అవకాశాలున్నట్లు అనుచరులు తెలిపారు. గత మూడు దశాబ్దాలుగా ఆక్వా పరిశ్రమను నడుపుతున్న గ్రంధి శ్రీనివాస్ ఇళ్లపై ఇటీవల ఇన్‌కంటాక్స్ అధికారులు వరుస దాడులు నిర్వహించారు.

మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ గురువారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మీడియా సమావేశంలో వెల్లడించారు. తన రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్, పార్టీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త విజయసాయిరెడ్డికి పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో బ్రిటీష్ విధానాలు నచ్చకే పార్టీకి రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. ఐదేండ్లు పాలించాలని కూటమికి రాష్ట్ర ప్రజలు తీర్పు చెబితే కనీసం ఐదు నెలలు కూడా టైం ఇవ్వకుండా ధర్నాలు అంటే ఎలా అని ప్రశ్నించారు. పార్టీ అంటే ప్రజాస్వామ్య బద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. గత ఐదేండ్లు పార్టీ కార్యకర్తలు నలిగిపోయారన్నారు.

హాస్టల్ తనిఖీలపై బండారం బయటపడుతుందని భయమా..? ప్రభుత్వంపై సబితా ఇంద్రారెడ్డి ఫైర్

హైదరాబాద్, డిసెంబర్ 12:తాండూరు గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌కు గురైన విద్యార్థులను పరామర్శించేందుకు వెళ్తున్న మాజీ మంత్రులు సబితారెడ్డి సత్యవతి రాథోడ్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా మాజీ మంత్రులు, బీఆర్ఎస్ నాయకులు రోడ్డుపై భైఠాయించి నిరసన తెలియజేశారు.

హాస్టల్ తనిఖీలు చేస్తే ప్రభుత్వం బండారం బయటపడుతుందని భయమా.. అని ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. ఫుడ్ పాయిజన్ ఘటనల వెనుక ప్రభుత్వ వైఫల్యం కనడుతోందని మండిపడ్డారు. జగిత్యాలలో 48 మంది అస్వస్థతకు గురైతే.. ఇక రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందో తెలుస్తోందన్నారు. తాండూరులో 15 మంది పిల్లలు అస్వస్థతకు గురైతే తల్లిదండ్రులను హాస్టల్ లోనికి అనుమతించలేదు. విద్యార్థులను ఆస్పత్రికి తీసుకెళ్లకుండా హాస్టల్‌లోనే చికిత్స చేయించడమేంటి..? అని ప్రశ్నించారు.

ఆస్పత్రి నుంచి మోహన్ బాబు డిశ్చార్జ్

హైదరాబాద్, డిసెంబర్ 12:గత మూడు రోజులుగా మంచు ఫ్యామిలీలో వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈ గొడవల నేపథ్యంలో మోహన్ బాబు అనారోగ్య సమస్యలతో హైదరాబాద్ లోని కాంటినెంటల్ ఆసుపత్రిలో మంగళవారం రాత్రి చేరారు. విపరీతమైన ఒళ్లు నొప్పులు, స్పృహ కోల్పోయిన పరిస్థితుల్లో ఆయన ఆసుపత్రిలో చేరారు. ఆయన ఎడమ కంటి కింద గాయమయింది. బీపీ పెరిగింది. గుండె కొట్టుకోవడంలో కూడా హెచ్చుతగ్గులు కనిపించాయి.

ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి మెరుగవడంతో వైద్యులు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. ఈ మధ్యాహ్నం 2 గంటలకు ఆసుపత్రి నుంచి ఆయన డిశ్చార్జ్ అయ్యారు. ఆసుపత్రి నుంచి నేరుగా జల్ పల్లి లోని ఇంటికి చేరుకున్నారు. మరోవైపు మీడియా ప్రతినిధిపై దాడి చేసిన ఘటనకు సంబంధించి మోహన్ బాబుపై హత్యాయత్నం కేసును పోలీసులు నమోదు చేశారు.

కాగా, సినీ నటుడు మోహన్ బాబు ఫ్యామిలీ గొడవ విషయంలో ఇప్పటి వరకు మూడు కేసులు నమోదు చేయడం జరిగిందని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. మోహన్ బాబు నివాసంలో జరిగింది వాళ్ల వ్యక్తిగతమని? అయితే వాళ్ల వల్ల పబ్లిక్ డిస్టర్బ్ కాకూడదని చెప్పారు. జల్ పల్లిలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతున్నందువల్లే ముగ్గురికీ నోటీసులు ఇచ్చామని తెలిపారు.

అమెరికన్ ఎక్స్‌ప్రెస్ బెంగళూరు గురుగ్రామ్‌లలో పర్యావరణ, జీవవైవిధ్యం కోసం 'వసుంధర' కార్యక్రమం

హైదరాబాద్, డిసెంబర్ 12:అమెరికన్ ఎక్స్‌ప్రెస్, సేఫ్ వాటర్ నెట్‌వర్క్‌తో భాగస్వామ్యంతో, బెంగళూరు గురుగ్రామ్‌లలో పర్యావరణ స్థిరత్వం, జీవవైవిధ్య పరిరక్షణ వాతావరణ స్థితిస్థాపకతను ప్రోత్సహించడానికి రూపొందించిన మూడేళ్ల కార్యక్రమం వసుంధర కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది.? వసుంధర యొక్క విజన్ ప్రాంతీయ ప్రభావం ఈ కార్యక్రమం రెండు నగరాల్లో నీటి వనరుల నిర్వహణ, సుస్థిర వ్యవసాయం, జీవవైవిధ్య పరిరక్షణ పునరుత్పాదక ఇంధనానికి ప్రాధాన్యత నిస్తుంది. బెంగళూరు: ఐవరఖండపుర సరస్సు చుట్టూ, స్థానిక నీటి లభ్యతను పెంచడానికి బాహ్య వనరులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి ప్రోగ్రామ్ వసుంధర 18-మిలియన్-లీటర్ వర్షపునీటి హార్వెస్టింగ్ నిర్మాణాన్ని నిర్మిస్తోంది. సంఘంలో స్థితిస్థాపకతను పెంపొందిస్తూ స్థానిక నీటి సవాళ్లను పరిష్కరించడంలో ఇది కీలకమైన దశ.? అమెరికన్ ఎక్స్‌ప్రెస్, ఇండియా సీఈఓ, కంట్రీ మేనేజర్ సంజయ్ ఖన్నా మాట్లాడుతూ, "అమెరికన్ ఎక్స్‌ప్రెస్‌లో, కమ్యూనిటీలు పర్యావరణంపై సానుకూల ప్రభావాన్ని సృష్టించడానికి మేము కట్టుబడి ఉన్నాము. గురుగ్రామ్: ఆరావళి ప్రాంతంలో, 15,000 చెట్లను నాటడం మరియు 10,000 హెక్టార్లలో భూమి పునరుద్ధరణతో సహా అటవీ నిర్మూలన పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణ ప్రధానమైనది. ఈ చర్యలు గ్రీన్ కవర్‌ను పెంచుతాయి, జీవవైవిధ్యాన్ని పెంచుతాయి ప్రాంతం యొక్క వాతావరణ స్థితిస్థాపకత ప్రయత్నాలకు మద్దతు ఇస్తాయి. కర్బన ఉద్గారాలను తగ్గించడం పునరుత్పాదక శక్తిని ప్రోత్సహిస్తూ సౌరశక్తితో పనిచేసే పరిష్కారాలు కీలకమైన బహిరంగ ప్రదేశాలలో కూడా అమలు చేయబడతాయి.? అమెరికన్ ఎక్స్‌ప్రెస్‌లో కార్పొరేట్ సస్టైనబిలిటీ హెడ్ మాడ్జ్ థామస్ ఇలా వ్యాఖ్యానించారు, "వసుంధర అనేది స్థానిక నిశ్చితార్థం విద్య ద్వారా ఒత్తిడిలో ఉన్న నీటి సంక్షోభాన్ని పరిష్కరించడానికి పర్యావరణ పురోగతిని సాధించడం. వ్యవసాయం పరిరక్షణలో చిన్న సూక్ష్మ పరిశ్రమలను ప్రారంభించడానికి 85 గ్రామాల నుండి దాదాపు వెయ్యి మంది మహిళలు శిక్షణ వనరులను పొందుతారు. సేఫ్ వాటర్ నెట్‌వర్క్ ప్రోగ్రామ్‌లు భాగస్వామ్యాల వైస్ ప్రెసిడెంట్ పూనమ్ సేవక్ ఇలా పంచుకున్నారు, ''అమెరికన్ ఎక్స్‌ప్రెస్‌తో ప్రోగ్రామ్ వసుంధరను నడిపించడం మాకు గౌరవంగా ఉంది, ఇది సమాజ భాగస్వామ్యం మరియు పర్యావరణ పునరుద్ధరణలో పాతుకుపోయింది.

వర్షాల దాటికి తిరుమల ఘాట్‌రోడ్డులో విరిగిపడిన కొండచరియలు

అమరావతి, డిసెంబర్ 12: అల్పపీడనం కారణంగా ఏపీలోని పలు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా తిరుమల , తిరుపతిలో గురువారం భారీ వర్షంకురిసింది. వర్షం కురవడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. తిరుపతి నుంచి తిరుమలకు వెళ్లే ఘాట్ రోడ్లపై కొండచరియలు విరిగిపడ్డాయి. తిరుమల 2వ ఘాట్‌రోడ్డులోని హరిణికి సమీపంలో బండరాళ్లు జారిపడ్డాయి. దీంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది బండరాళ్లను తొలగిస్తున్నారు. వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని టీటీడీ అధికారులు కోరారు. వర్షాల కారణంగా పాప వినాశనం, శ్రీవారి పదాలకు వెళ్లే మార్గాలను తాత్కాలికంగా మూసివేశారు. గో గర్భం, పాప వినాశం పూర్తిగా నిండిపోయి బయటకు నీరు ఔట్ ఫ్లో అవుతున్నది. భారీగా కురిసిన వర్షం వల్ల తిరుపతి వీధులు జలమయం అయ్యాయి. గొల్లవానిగుంట, లక్ష్మీపురం కూడలి తదితర లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు ప్రవహిస్తున్నది. వెస్ట్ చర్చి చౌరస్తాలోని రైల్వే అండర్ బ్రిడ్జి ప్రాంతం వర్షపు నీటితో నిండిపోవడ